



# విజయభాను






విశాఖపట్నం, మంగళవారం 03-08-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 277 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# ఢిల్లీలో 'ఉక్కు' భగ భగలు




## కలిసి పోరాడదాం...ఉక్కును కాపాడుకుందాం

## జంతర్ మంతర్ వద్ద ధర్నాలో విజయ సాయిరెడ్డి

న్యూఢిల్లీ : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ విక్రయించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై రాజకీయ పార్టీలకు అతీతంగా పోరాటం చేసి విశాఖ ఉక్కును కాపాడుకుందామని వైఎస్సార్సీ పార్లమెంటరీ పార్టీ నాయకులు వి.విజయసాయి రెడ్డి పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉక్కు పోరాట కమిటీ సోమవారం ఇక్కడ జంతర్ మంతర్‌లో నిర్వహించిన ధర్నాలో వైఎస్సార్సీపీ ఎంపీలందరితోపాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1960 దశకంలో ఏళ్ళతరబడి సాగించిన పోరాటాల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను సాధించారు. ఈ సుదీర్ఘ పోరాటానికి నాయకత్వం వహించిన టి.అమృతరావు 1966లో 21 రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మత్యాగానికి పాల్పడ్డారు. ఈరోజు అమృతరావు శత జయంతి సందర్భంగా మనమంతా ఆయన పోరాటాన్ని, ఆత్మబలిదానాన్ని మననం చేసుకోవలసిన అవసరం ఉందని అన్నారు.

విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అన్న నినాదంతో అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పోరాటంలో ఆంధ్రా మెడికల్ కాలేజీ, ఆంధ్రా యూనివర్శిటీ, ఏవీఎన్ కాలేజీ విద్యార్థులతోపాటు కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలోని కళాశాలల విద్యార్థులతోపాటు తెలంగాణ రాష్ట్రంలోని విద్యాలయాల విద్యార్థులు కూడా పాలుపంచుకున్నారని విజయసాయి రెడ్డి చెప్పారు. పోరాటం ఉధృతరూపం దాల్చి 1966 నవంబర్ 1న విశాఖపట్నం ఓల్డ్ టౌన్ ప్రాంతంలోని పాత పోస్టాఫీసు వద్ద జరిగిన ఆందోళనపై పోలీసులు తుపాకులతో విరుచుకుపడి జరిపిన కాల్పుల్లో 32 మంది ఉద్యమకారులు ప్రాణాలు విడిచారు.

వారి ఆత్మత్యాగాల కారణంగానే వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లుగా 1970 ఏప్రిల్ 17 అప్పటి ప్రధానమంత్రి ప్రకటించారు. అనంతరం విశాఖ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం 22 వేల ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం స్వీకారం చుట్టింది. దాదాపు 68 గ్రామాలకు చెందిన వేలాది


తరువాయి 2లో..


## ఉక్కు పరిరక్షణే ధ్యేయం

- మేయర్ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద శాంతియుత ధర్నా
- మద్దతు తెలియజేసిన రాష్ట్ర మంత్రి అవంతి, వైకాపా శ్రేణులు





వార్త 4లో....


## ప్రభుత్వ ఆస్పత్రులు మరింత మెరుగవ్వాలి

### కోవిడ్ నియంత్రణ, వైద్యరంగంలో నాడు-నేడుపై సీఎం జగన్ సమీక్ష



అమరావతి : 45 ఏళ్లకు పైబడ్డవారు, గర్భవతుల తర్వాత టీచర్లకు వ్యాక్సినేషన్‌లో అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆగస్టు 16వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో వీలైనంత త్వరగా టీచర్లకు వ్యాక్సినేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని తెలిపారు. కోవిడ్ ప్రోటోకాల్స్‌ను తప్పనిసరిగా పాటించేలా చూడాలని స్పష్టం చేశారు. ఎక్కడా కూడా పెద్ద ఎత్తున జనం గుమిగూడకుండా చూడాలని సూచించారు. తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో సోమవారం కోవిడ్ నియంత్రణ, వైద్యరంగంలో నాడు-నేడుపై సమీక్ష చేపట్టారు. సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ''పెళ్లిళ్ల సీజన్‌లో పెద్ద ఎత్తున ప్రజలు


తరువాయి 2లో..


## ఈ-రూపీని ప్రారంభించిన మోదీ



న్యూఢిల్లీ: దేశంలో నగదు రహిత లావాదేవీలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. వీటిని మరింత ప్రోత్సాహించేందుకు కేంద్ర ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఈ-రూపీ (E-RUPI) ని ప్రారంభించారు. వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ద్వారా దీనిని ప్రారంభించారు మోదీ. భారత్‌లో డిజిటల్ చెల్లింపుల ప్రక్రియను విస్తృతం చేయడమే కాక, మధ్యవర్తిత్వ సాధనాల ప్రమేయాన్ని తగ్గించడమే లక్ష్యంగా దీన్ని తీసుకొచ్చారు. ఈ వ్యవస్థను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆరోగ్య మంత్రిత్వ శాఖ, నేషనల్ హెల్త్ అథారిటీ సహకారంతో అభివృద్ధి చేశారు.

**ఈ-రూపీ అంటే..**

డిజిటల్ చెల్లింపులు సులభతరం చేసేందుకు ఈ-రూపీని తీసుకొచ్చారు. సేఫ్, సెక్యూర్ ఆధారంగా ఈ-రూపీ వినియోగం ఉండనుంది. ఈ-రూపీ విధానంలో వినియోగదారుల వివరాలు గోప్యంగా ఉంటాయి. క్యూఆర్ కోడ్, ఎస్ఎంఎస్ స్ట్రింగ్ ఓచర్లను లబ్ధిదారుడికి పంపడం ద్వారా చెల్లింపులు


తరువాయి 2లో..


## కొత్తగా 15 వందల కరోనా కేసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా 15 వందలకు పైగా కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గత 24గంటల్లో 59,641 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా, 1546మందికి పాజిటివ్ వచ్చింది. దీంతో కరోనా బారిన పడిన వారి సంఖ్య 19,70008కు చేరింది. మరోవైపు 1968మంది కరోనా నుంచి కోలుకోగా, మొత్తం 19,36016 మంది కరోనా నుంచి బయటపడ్డారు.

తాజాగా కరోనాతో పోరాడుతూ వివిధ ఆస్పత్రులలో చికిత్స 15 మృతి చెందారు. అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 5గురు మృతి చెందగా, కృష్ణా, ప్రకాశం జిల్లాల్లో ముగ్గరేసి, తూర్పుగోదావరిలో ఇద్దరు, గుంటూరు, శ్రీకాకుళం జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య 13,410కి చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో 20,582 యాక్టివ్ కేసులున్నాయి.






## రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుంది

### మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

విశాఖపట్నం : రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని. వ్యవసాయాన్ని లాభసాటి చేయడమే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. కలెక్టరేట్ లో జరిగిన జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమాన్ని, వ్యవసాయాభివృద్ధిని, రైతు శ్రేయస్సు కోరి నియోజకవర్గ, మండల స్థాయిల్లో రైతు భరోసా కేంద్రాలు వ్యవస్థ తీసుకొచ్చి మన ముఖ్యమంత్రి దేశంలోనే ఆదర్శంగా నిలిచారని మంత్రి అన్నారు. జిల్లాలో 627 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని. ఇప్పటికే 80 పూర్తయి రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతు భరోసా కేంద్రాలు ద్వారా రైతులకు ఎరువులు, నాణ్యమైన విత్తనాలు అందిస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక వ్యవసాయానికి బడ్జెట్ ప్రవేశపెట్టడం గొప్ప విషయమన్నారు. రైతులకు కొనుగోలు


తరువాయి 2లో..




# ఇంటి పన్ను పెంపకంపై అవగాహన కల్పించాలి

## - ప్రత్యేక సమావేశానికి ముందే కార్పోరేటర్లకు వివరించాలి

## - వార్డ్ నమూనాగా తీసుకొని ఎలా పెరుగుతాయో చెప్పాలి

## - జీవీఎంసీ కమిషనర్ కి జనసేన కార్పొరేటర్ల వినతి



విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఇంటి పన్నుపై ప్రత్యేక కౌన్సిల్ సమావేశానికి ముందే కార్పోరేటర్లకు అవగాహన కల్పించాలని జనసేన పక్ష నేత పీతల మూర్తి యాదవ్,జనసేన కార్పోరేటర్ దల్లి గోవిందరాజు డిమాండ్ చేశారు. జీవీఎంసీ కమిషనర్ సృజన ను కలిసి ఈమేరకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు మహా విశాఖ నగర పాలక సంస్థలో ఆస్తి మూలధనం ఆధారంగా పన్నులు పెంచుతున్న నేపథ్యంలో ఈ పెంపుదల అంశంపై నగర ప్రజలకే కాక నగర పాలక సంస్థ ప్రజాప్రతినిధులైన కార్పొరేటర్లు కూడా పలు సందేహాలు ఉన్నాయన్నారు. ఏ కేటగిరి లో పన్ను ఎలా పెరుగుతుందో అన్న దాని మీద స్పష్టత లేదని,.పన్ను పెంపుదల అంశంపై మహా విశాఖ నగర పాలక సంస్థ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించే ముందు ఏ ఏ క్యాటగరీ లలో పన్నులు ఎలా పెరుగుతాయో అన్న నమూనాను తయారు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.'' ఖాళీ స్థలాల కు ఏవిధంగా పెరుగుతుంది? నివాస గృహాలకు ఏ విధంగా పెరుగుతుంది? వాణిజ్య సంస్థలకు ఏ విధంగా పెరుగుతుంది? ''అనే అంశాలపై ఒక నమూనా పట్టికను తయారు చేసి కార్పొరేట్లకు వివరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. విశాఖ జిల్లాలోని నర్సీపట్నం మున్సిపాలిటీ ఇప్పటికే పట్టికను తయారుచేసి ప్రజల ముందుంచిందని ఆమెకు వివరించారు. . ప్రజల్లో అపోహలు తొలగించేందుకు ఒక వార్డును నమూనాగా తీసుకొని అక్కడ ఏ విధంగా పన్నులు పెరిగాయో రూపొందించాల్సిన గా సూచించారు. . ఆ నమూనా పట్టికను 7 వతేదీ ప్రత్యేక సమావేశానికి ముందే కార్పొరేటర్లకు వివరించడంతో పాటు అందులోని అంశాలను సచివాలయాల్లో ప్రదర్శించాలని కోరారు. . వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి పాలనలో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నారని అందులో భాగంగా ప్రజలు తమ కు వర్తించే పన్నులు గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని పన్నులు ఏవిధంగా పెరుగుతాయి అన్న నమూనా పట్టికను తయారుచేసే ప్రదర్శించాలని కోరారు.

రానున్న ఐదు సంవత్సరాలలో ప్రతియేటా ఏ రకంగా పెరుగుతుందో ఆ పట్టికలో పొందు పరిచి . పన్నుల పెంపకం కోసం ఏడవ తేదీన ప్రత్యేక కౌన్సిల్ సమావేశం నిర్వహించే ముందే కార్పొరేట్ల కోసం మరో సమావేశాన్ని ఏర్పాటు చేసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయించగలరని విజ్ఞప్తి చేశారు.

# 'డయల్ యువర్ కమిషనర్' మరియు 'స్పందన' కార్యక్రమములు నిర్వహించిన కమిషనర్



విశాఖపట్నం :- డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంనకు 25 ఫోన్ కాల్స్, స్పందనలో 32 ఫిర్యాదులు వచ్చాయని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన తెలిపారు. సోమవారం ఆమె జివిఎంసి సమావేశ మందిరం నుండి ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 1800-4250-0009 ద్వారా డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం, ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01 గంట వరకు ''స్పందన'' కార్యక్రమం నిర్వహించారు. డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో రెండవ జోనుకు 03, మూడవ జోనుకు 02, నాలుగవ జోనుకు 01, అయిదవ జోనుకు 04, ఆరవ జోనుకు 09, ఎనిమిదవ జోనుకు 04, పిడి (యు.సి.డి.)నకు 01, ఇతరులు 01, మొత్తము 25 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు. ''స్పందన'' కార్యక్రమంలో స్వీకరించిన 32 ఫిర్యాదులు: ''స్పందన'' కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు రెండవ జోనుకు 06, మూడవ జోనుకు 01, నాలుగవ జోనుకు 03, అయిదవ జోనుకు 03, ఆరవ జోనుకు 04, ఎనిమిదవ జోనుకు 04, మెయిన్ ఆఫీసు నకు 11, మొత్తము 32 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన కమీషనర్ ఉన్నతాధికారులతోను, జోనల్ కమిషనర్లతోను మాట్లాడుతూ డయల్ యువర్ కమిషనర్, స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకుగాను తగు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎ.వి.రమణి, డా. వి. సన్యాసి రావు, ప్రధాన ఇంజినీరు రవి కృష్ణరాజు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ సి. వాసిదేవ రెడ్డి, జె.డి.(అమృత్) విజయ భారతి, డి.సి.(ఆర్) నల్లనయ్య, ఎ.డి.హెచ్. ఎం. దామోదర రావు, యు.సి.డి.(పి.డి.) వై. శ్రీనివాస రావు, ఎఫ్.ఎ ఏ.ఒ. మల్లికాంబ, డి.పి.ఓ. చంద్రిక, సిటీ ప్లానర్ ప్రభాకర్, డి.సి.పి. నరేంద్ర, పర్యవేక్షక ఇంజినీర్లు వినయ్ కుమార్, కె.వి.ఎన్.రవి, గణేష్ బాబు, రాజా రావు, వేణు గోపాల్ తదితర అధికారులు పాల్గొన్నారు.



**భారతదేశం 75 వ స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా, విశాఖరత్న కళా పరిషత్ అధ్వర్యం లో, తేదీ 29.8.2021 సాయంత్రం కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించ నున్న 'ప్రజా సేవకు పట్టాభిషేకం' కార్యక్రమ బ్రోచర్ ను ఆవిష్కరిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎడ్యుకేషన్ మరియు వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ మళ్ళ విజయ ప్రసాద్ , సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పి.ఏ భాస్కరరావు, రాజేంద్ర ప్రసాద్ మరియు అభిషేక్ .**

# ఐఐఎం లో రెండు గోల్డ్ మెడల్స్ సాధించిన 44 ఏళ్ల విశాఖ గృహిణి




విశాఖపట్నం : ప్రేరణ బెయిడ్ ఎం బి ఎ లో ,ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంటు (ఐఐఎం) లో రెండు బంగారు పతకాలు సాధించారు.ఐఐఎం విశాఖపట్నం నుండి మొదటి ర్యాంకు సాధించి ప్యూర్ గోల్డ్ మెడల్ సాధించారు. అదేవిధంగా స్కాలస్టిక్ పెర్ఫార్మెన్స్ (స్కాస్టిక్ పెర్ఫార్మన్స్ ) లో ఎంబిఎ పూర్తి చేసి గోల్డ్ మెడల్ పొందారు.ఉన్నత చదువులు చదవడానికి వయసు అడ్డురాదని నిరూపించారు. ప్రముఖ ఐటీ కంపెనీ అధినేత,ఎసిఎన్ ఇన్ ఫో టెక్ (రుషి కొండ)సిఈఓ చమన్ బెయిద్ సతీమణి అయిన ప్రేరణ .... ప్రముఖ సంఘసేవకులు, వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్, విశాఖపట్నం వాకర్సు క్లబ్ ( చార్టర్ నెం-1 )అద్యక్షులు, రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షులు, కమల్ బెయిడ్ కోడలు కావడం గమనార్హం. ఈ వయసు లో చదవడం ఒక ఎత్తు. గోల్డ్ మెడల్ తెచ్చు కోవడం ఇంకో ఎత్తు అని కమలబెయిడ్ ఆమె ను అభినందించారు. కమల్ బెయిడ్ ఎంతో మందికి తమ సంస్థ ద్వారా ఉపాధి కలిపిస్తున్న మంచి కుటుంబం నుండి వచ్చిన మహిళ కావడం విశేషం.

# నిర్మాణ పనులను పరిశీలించిన పిళ్ళా వెంకటరావు



మధురవాడ : మహా విశాఖ 7 వ వార్డు పరిధిలో ఉన్న స్వతంత్ర నగర్ లో కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ గారి ఆదేశాలతో సోమవారం పిళ్ల వెంకట రావు గారు వీధి కాలువల నిర్మాణ పనులను అలాగే చంద్రం పాలెంలో సీసీ రోడ్డు పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిర్మాణ పనులు త్వరతగిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను కోరారు. అయన వెంట స్థానికులు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఒలింపియాడ్ లో గాజువాక శ్రీ చైతన్య స్కూల్ హవా




గాజువాక: ఐ ఎన్ టి ఎస్ ఓ ఒలింపియాడ్ రెండో లెవెల్ లో 58 విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్లు, 34 మంది బంగారు పతకాలు వీటితో పాటు ? మంది వివిధ రకాలైన బహురుతులు సాధించారని ప్రిన్సిపాల్ కామాక్షి సోమవారం జరిగిన అనందన సభలో తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున విద్యార్థులు గాజువాక శాఖ నుండి జాతీయస్థాయి పోటి పరీక్షల్లో బహుమతులు గెలుచుకోవడం అభినందనీయమని ఏ.జి. ఎం సురేష్ ఆర్.వి. రమణ , ఏ.సి.డీ. రాజేష్, జోనల్ డీన్ వెంకటరమణ,సి అండ్ ఎం ఇంచార్జి గౌరీ చంద్రశేఖర్, ఏ.ఓ శ్రీనివాస్, విద్యార్థుల తల్లి దండ్రులు ఉపాధ్యాయులు కొనియాడారు.

## డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు స్థలం సేకరిస్తున్న అండిబ సర్పంచ్ సత్యనారాయణ

తామర్ల, హుకుంపేట : హుకుంపేట మండలం అండిబ గ్రామ పంచాయతీలో స్థానికు లతో చర్చించి డిజిటల్ లైబ్రరీ కొరకు స్థలం సేకరించడమైనది, లైబ్రరీ కి సంబం ధించిన పనులు త్వరితగతిన పనులు ప్రారంభిం చాలని అలాగే లైబ్రరీ లో కంప్యూటర్స్ మరియు లైబ్రరీ కి సంబంధించిన అన్ని రకాల పుస్తకాలు ఏర్పాటు చేయడంవల్ల స్థానికంగా ఉండే యువతకు, పది ఇంటర్ డిగ్రీ చదువు తున్న యువతీ యువకులకు ఉపయోగ పడుతుందని సర్పంచ్ తెలియజేశారు అలాగే ప్రభుత్వం ఇస్తున్ననటువంటి బిల్డింగ్ కు భూమి ప్రదాత చేసినటువంటి దాతలకు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సింహాచలం సర్వేర్, పాడి రాజారావు వైస్ సర్పంచ్, సంసాడి అప్పన్న ఎక్స్ వైస్ సర్పంచ్, గెమ్మెల్యే కొండబాబు వైసిపి నాయకులు, దగ్గర.అప్పలకొండ బాబు, టీ.రాంబాబు వాలంటీర్స్ గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

**మొదటి పేజీ తరువాయి**

# ఢిల్లీలో ఉక్కు భగ భగలు

మంది రైతులు తమ భూములను ప్రభుత్వానికి అప్పగించారని విజయసాయి రెడ్డి చెప్పారు. రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ (ఆర్ఐఎన్ఎల్) పేరిట 1982 ఫిబ్రవరిలో విశాఖ స్టీల్ ప్లాంట్కు అంకురార్పణ జరిగింది. 1991లో ఉత్పాదన ప్రారంభించింది. 15 వేల మంది పర్మినెంట్ ఉద్యోగులు, 17 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, 70 వేల మంది పరోక్ష సిబ్బందితో రాష్ట్రంలో ఏర్పడిన అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ విశాఖ ఉక్కు. ఇటీవల కోవిడ్ మహమ్మారి దేశ వ్యాప్తంగా సృష్టించిన మత్యుఘోష నేపథ్యంలో వేలాది టన్నుల లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ను రైలు ద్వారా వివిధ ప్రాంతాలకు తరలించి లక్షలాది మంది కరోనా బాధితుల ప్రాణాలను కాపాడింది విశాఖ ఉక్కు కర్మాగారం. క్లిష్ట సమయంలో జాతికి అంత మహత్తరమైన సేవలు అందించిన ఈ సంస్థను ప్రైవేటీకరించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం దుర్మార్గం. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆశనిపాతం అని విజయసాయి రెడ్డి అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు కేంద్ర పావులు కదుపుతున్నట్లుగా తెలిసిన వెంటనే గత ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విశాఖ పర్యటన సందర్భంగా ఉక్కు కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపి ప్రైవేటీకరణకు బదలుగా స్టీల్ ప్లాంట్ను పరిరక్షించుకోవడానికి ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించారు. విశాఖ ఉక్కు ప్రైవేటకరణకు బదులుగా దానిని తిరిగి లాభాల బాటలో పెట్టడానికి ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తూ ప్రధానమంత్రికి లేఖ రాశారు. విశాఖ స్టీల్ ప్లాంట్కు సొంతంగా ఇనప ఖనిజం, బొగ్గు గనులు లేవు. ఫలితంగా బాలదిల్లలోని ఎన్ఎండీసీ గనుల నుంచి మార్కెట్ రేట్కు ఇనుప ఖనిజం కొనుగోలు చేయవలసి వస్తోంది. కాబట్టి సొంతంగా గనులు కేటాయించాలి. అలాగే విశాఖ ఉక్కుపై 22 వేల కోట్ల రూపాయల రుణ భారం ఉంది. 14 శాతం వడ్డీ రేటుతో పొందిన ఈ రుణాన్ని తక్కువ వడ్డీ రేటుకు మార్చి వడ్డీ చెల్లింపులపై 2 ఏళ్ళపాటు మారటోరియం విధించాలని శ్రీ విజయసాయి రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్పరం కాకుండా ఉక్కు కార్మిక సంఘాలు జరిపే పోరాటంలో మా పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సంఘీభావం సంపూర్ణంగా ఉంటుందని తెలిపారు. రాజకీయాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా ఉక్కు కర్మాగారం పరిరక్షణ కోసం ఉమ్మడిగా పోరాటం చేయడానికి తాము ముందు నిలబడతామని హామీ ఇచ్చారు. ఎన్నో ఏళ్ళ పోరాటలు, అనేక మంది ఆత్మబలిదానాలు, వేలాది మంది భూముల త్యాగాలతో అవతరించిన సంపద విశాఖ ఉక్కు. ఈ సంపదను కేంద్ర ప్రభుత్వం విక్రయించుకుంటే భావి తరాల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుంది. కాబట్టి విశాఖ ఉక్కును కాపాడుకునేందుకు సమష్టిగా పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నందున కలసికట్టుగా పోరాడదామని పిలుపునిచ్చారు.

# ఈ-రూపీని ప్రారంభించిన మోదీ

జరుగుతాయి. బ్యాంక్ ఖాతాలు, కార్డులు, యాప్లతో సంబంధం లేకుండా వినియోగదారుడు లావాదేవీలు జరుపవచ్చు. దీనిలో మరో ప్రయోజనం ఏంటంటే కార్డు, పేమెంట్ యాప్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ లేకుండానే చెల్లింపులు చేయవచ్చు. ప్రస్తుతం 8 బ్యాంకుల ద్వారా ఈ-రూపీ సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# ప్రభుత్వ ఆస్పత్రులు మరింత మెరుగవ్వాలి

ఒక చోటకు వచ్చే అవకాశాలున్నాయి. కోవిడ్ విస్తరణకు దారితీసే అవకాశాలున్నాయి. శుభకార్యాల్లో వీలైనంత తక్కువ మంది ఉండేలా చూడాలి. పెళ్లిల్లో 150 మంది మాత్రమే ఉండాలి. కోవిడ్ నివారణ చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి. మాస్కులు ధరించడం, భౌతిక దూరం పాటించేలా చర్యలు తీసుకోవాలి'' అని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. వ్యాక్సినేషన్ ప్రక్రియ జోరుగా సాగేంతవరకూ జాగ్రత్తలు తప్పనిసరని సీఎం జగన్ స్పష్టం చేశారు. రెండు నెలలపాటు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆర్టీపీసీఆర్ టెస్టులు మాత్రమే చేయాలని, ఆ పరీక్షల్లో కచ్చితమైన నిర్ధారణలు వస్తాయని గుర్తుచేశారు. ఇంటింటీ సర్వే కొనసాగాలని, లక్షణాలు ఉన్నవారికి పరీక్షలు చేయాలని, 104 నంబర్ యంత్రాంగం సమర్థంగా సేవలందించేలా నిరంతరం పర్యవేక్షణ, సమీక్ష చేయాలని సూచించారు. విలేజ్ క్లినిక్స్ను పీహెచ్సీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనుసంధానం చేయాలని సీఎం జగన్మోహన్ రెడ్డి చెప్పారు. వైద్యారోగ్య రంగంలో నాడు - నేడు పనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సీఎం సూచించారు. నిధులపరంగా ఒక కార్యాచరణ ప్రకారం ముందుకురావాలని చెప్పారు. ఒక మంచి ఉద్దేశంతో 16 వైద్య కళాశాలల నిర్మాణాలను చేపట్టామని సీఎం జగన్ గుర్తుచేశారు. కళాశాలల్లో సరైన యాజమాన్య విధానాలపై ఎస్ఓపీలను రూపొందించాలని చెప్పారు. ఆయన మాట్లాడుతూ.. '' ఈ తరాలకే కాదు, భవిష్యత్ తరాలకు కూడా అత్యుత్తమ వైద్యం ప్రజలకు అందాలన్నదే మా కల. ప్రభుత్వ ఉద్యోగి కూడా వైద్యం కోసం ప్రభుత్వ ఆస్పత్రులను ఎంపికచేసుకునేలా వాటిని తీర్చిదిద్దాలి. ఎల్లప్పుడూ కూడా ఈ మెడికల్ కాలేజ్ ఆస్పత్రులు కొత్తగా కనిపించాలి. అత్యంత నాణ్యమైన, సమర్థవంతమైన సేవలు అందాలి. కార్పొరేట్ఆస్పత్రులకు దీటుగా వీటిని నిర్వహించాలి. అందుకు తగ్గ ఎస్ఓపీలను తయారు చేయండి. ఎలా నిర్వహిస్తామో పద్ధతులను తయారు చేసి నాకు సమర్పించండి'' అని అధికారులకు సీఎం జగన్మోహన్రెడ్డి తెలిపారు.

## రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుంది

కేంద్రాలు, గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నామని. జిల్లాలో కొనుగోలు

కేంద్రాలు మరిన్ని పెంచుతామని అన్నారు. ఈ-క్రాప్ విధానంలో రైతులందరినీ నమోదు చేసి.. వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. ఇనాం భూముల్లో రైతు భరోసా కల్పించిన ఘనత వైసీపీ ప్రభుత్వ ఘనత అని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 3 ఎకరాలు ఉంటేనే బోరు వేసుకునే సౌలభ్యం ఉందని. ఎకరం ఉన్న రైతులకు కూడా ఆ సౌకర్యం కల్పించే విషయమై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. జిల్లాలోని సబ్బవరంలో ఏర్పాటు చేసిన సీడ్ ప్రాసెస్సింగ్ ప్లాంట్ మంజూరైందని. నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. సాయిల్ టెస్టింగ్ లాబ్స్ విశాఖ, అనకాపల్లిలో ఉన్నాయని, నర్సీపట్నంలో ఏర్పాటు చేయాలని సూచించామని అన్నారు. వ్యవసాయ సంబంధిత సమస్యలను వ్యవసాయ శాఖ మంత్రి కన్నబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. జిల్లాలోని 11.16 వేల హెక్టార్లకు 2.09 హెక్టార్లు సాగు జరుగుతోందని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 756 కోట్లు రైతు భరోసాగా ఇచ్చిందని అన్నారు. ఇకపై ప్రతినెలా 3వ శుక్రవారం వ్యవసాయ అడ్వైజరీ సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ఈ తరహా సమావేశాలు అడ్వైజరీ బోర్డు చైర్ పర్సన్, సభ్యుల సమక్షంలో నియోజకవర్గ, మండల స్థాయిల్లో ప్రతినెలా జరిగేలా చూస్తామన్నారు. జైజవాన్, జైకిసాన్, రైతును రాజు చేస్తామని గత ప్రభుత్వాలు మాటలకే పరిమితమయ్యాయని.. సీఎం జగన్ మాత్రం వాటిని ఆచరణలో పెట్టారని అన్నారు. వ్యవసాయంలో సంస్కరణలు తీసుకొచ్చి దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి

రెండడుగులు వేస్తే, జగన్ నాలుగడుగులు వేస్తున్నారని అన్నారు. గతంలో రైతులకు ఉచిత కరెంట్ ఇస్తామని వైఎస్ అంటే. ఎద్దేవా చేసారని అన్నారు. రైతు శ్రేయస్సు కోసం తమ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తుందని ఈసందర్భంగా మంత్రి మరోసారి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్నారు. అంతకు ముందు అగ్రికల్టర్ ఎడ్వయిజరి బోర్డు సమావేశం నిర్వహించ బడింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ మరియు సంబంధిత అధికారులు మంచి దిగుబడుల కు, ఆదాయానికి గాను రైతులకు సలహాలు సూచనలు ఇన్యాలని, మేలైన విత్తనాలు,, ఎరువుల ను అందించాలన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రోగ్రసి వ్ రైతులు పలు సమస్యలను కమిటీ దృష్టికి తెచ్చారు. జిల్లా కలక్టరు డా. ఎ. మల్లి ఖార్జున మాట్లాడుతూ , అధికారులు రైతుల తెలిపిన అంశాల పై తన తో చర్చించాలన్నారు. కమిటీ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరిస్తామని తుఫానులో తమలపాకుల రైతులు నష్టపోతున్నారని ఈ పంటను రైతు భరోసా పరిధిలోకి తేవడానికి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో విప్ బూడి ముత్యాల నాయుడు- పాయకరావుపేట శాసనసభ్యులు గొల్లబాబురావు, పాడేరు శాసనసభ్యులుకె.భాగ్యలక్ష్మీ, ఎలమంచిలి శాసనసభ్యులు కన్నబాబు, గాజువాక శాసనసభ్యులు తిప్పలనాగిరెడ్డి, అరకు శాసనసభ్యులు శెట్టి ఫాల్గున, విశాఖ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, విశాఖ వెస్ట్ శాసనసభ్యులు పి.వి.జి.నాయుడు, డిసిఎమ్ ఎస్ ఛైర్మన్, వుడా ఛైర్మన్ అక్కరమాని విజయనిర్మల, జాయింట్ కలెక్టర్ యం .వేణుగోపాల్ రెడ్డి, జాయింట్ డైరెక్టర అగ్రికల్చర్ లీలావతి, సెరి కల్చర్, హార్టి కల్చర్, ఎనిమల్ హస్బెండరీ, సివిల్ సప్లయిస్, ఎపిఇపిడిసిఎల్, ఎడి మార్కెటింగ్, తదితర అధికారులు, ప్రోగ్రసివ్ రైతులు సరస్వతి, గంగు నాయుడు, ఆనంద్, రమణ, పాండు, సూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ డైరీ ఆవిష్కరణ



మాధవధార : ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ డిపార్ట్మెంట్ లో 1990వ ఏడాదిలో నూట పదహారు మంది ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన పోలీసుల డైరీని స్నేహితుల దినోత్సవం సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో ఉండే పోలీసులు ఒకే చోట కలవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఒకరినొకరు కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడుపుతూ ఉండటం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. నూట పదహారు మంది పోలీసుల బయోడేటాను సేకరించి డైరీ లో పొందుపరచడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, నేషనల్ బాక్సర్ పప్పల వరాహ నరసింహం లను పోలీసులు సన్మానించారు.

## దోమల నివారణకు ప్రభుత్వం
# రక్షణ చర్యలు చేపట్టాలి
### బీజేపీ అధ్యక్షులు మేడపాటి రవీంద్ర



విశాఖపట్నం : కరోనా సెకండ్ వేవ్ ఇంకా పూర్తి కాలేదని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ప్రధానంగా వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల్లో ఒకటైన డెంగ్యూ జ్వరం వ్యాప్తి కూడా అధికంగా ఉందని, ఈ వ్యాప్తి ప్రధానంగా దోమల వలన విస్తరిస్తుందని అన్నారు. ప్రజలకు ఉండే వ్యాధి లక్షణాలను బట్టి ఏవి కరోనా లక్షణాలో, ఏవి డెంగ్యూ లక్షణాలో తెలియడం లేదని, వారికి లక్షణాలను బట్టి వ్యాధి నిర్ధారణ జరిగేలా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, తగిన వైద్య పరీక్షలు చేయించాలని, దోమల నివారణకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో రక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా అధ్యక్షులు రవీంద్ర కోరారు.

## నిరుపేద మహిళల వివాహాలకు
# కలిగొట్ల స్నిగ్ధ శ్రీ దేవి ఫౌండేషన్ ఆర్థిక సహాయం



భీమునిపట్నం : స్థానిక చిన్న బజార్ లో ఉన్న కలిగొట్ల స్నిగ్ధ శ్రీ దేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భీమిలి కొంకి వీధికి చెందిన నిరుపేద, నిరాశ్రయ మహిళ పెడమట్ల విజయలక్ష్మి కుమార్తె పెడమట్ల భవాని వివాహానికి పదివేలు రూపాయలు మరియు భీమిలి మండలం మజ్జి వలస లో తల్లిదండ్రులు లేనటువంటి పేద ఒంటరి యువతి సరగడ చిట్టి చంద్రకళ వివాహానికి పదివేలు రూపాయలు, కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి, ఆ ఇద్దరు మహిళలకు వివాహ ఖర్చులు నిమిత్తం ఒకఒక్కరికి పదివేలు రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ కార్యక్రమం లో...

కలిగొట్ల భానోజిరావు, కలిగొట్ల శ్రీనివాస్ రావు మరియు ఊడికల శ్రీనివాసరావు, గందా రాము, ఉసిరికల తాతాజీ మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రూరల్ జిల్లా సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి
### మాజీ ఎమ్మెల్సీ డీ వి సూర్యనారాయణ రాజు



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా సీఎం క్యాంపు కార్యాలయంలో మాజీ శాసన మండలి సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు డి వి సూర్యనారాయణరాజు మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది. రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ నియమించి నందుకు ధన్యవాదాలు తెలుపుతూ, కోటవురట్ల మండలం పందూరు గ్రామానికి నిర్మించనున్న బ్రిడ్జికి పి ఆర్ నిధులు విడుదల చేయాలని, నర్సీపట్నం నియోజకవర్గం ,పాయకరావుపేట నియోజకవర్గం సమస్యలు వివరించడం జరిగినది,కోటవురట్ల మండలం టి జగ్గంపేట గ్రామం శివారు గ్రామమైన తడపర్తి గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ క్లియరెన్స్ ఇప్పించి వారికి తారు రోడ్డు అయ్యేలా చూడాలని కోరారు, రామచంద్రపురం గ్రామ శివారు అయిన అల్లుమియ్య పాలెం తారు రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేయాలని కోరడం జరిగినది.

## సారా తయారీ స్థావరాలపై
### పోలీసులు దాడులు



దాడులు నిర్వహిస్తున్న పోలీసులు

మాకవరపాలెం : మాకవరపాలెం మండలం భీమబోయినపాలెం గ్రామ పనరిధిలో గల కొండ ప్రాంతంలో సారా తయారీ స్థావరంపై మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 1000 లీటర్ల బెల్లం పులుపును ద్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సారా తయారీ, విక్రయాలపై నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎవరైనా సారా తయారు చేసినా విక్రయించినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఏఐటియుసి జాతీయ ఉపాధ్యక్షుడు
## కామ్రేడ్ వి.వి.రామారావు మృతికి
### సిజెఎం కాంగ్రెస్ కార్మిక సంఘం తీవ్ర సంతాపం

భీమునిపట్నం : ఏఐటియుసి జాతీయ ఉపాధ్యక్షుడు కామ్రేడ్ వి.వి.రామారావు మృతికి సిజెయం కాంగ్రెస్ కార్మిక సంఘం నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు సీజేఎం కాంగ్రెస్ కార్మిక సంఘం అధ్యక్షులు జె.వి.కైలాస్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ దల్లీ అప్పల రెడ్డి లు మాట్లాడుతూ ఆయన అకాలంగా మృతిచెందడం బాధాకరమని అన్నారు కార్మిక ఉద్యమాల్లో ఉద్యమకారుడిగా, కార్మికులకు మంచి చేసే నాయకుడు గా మంచి పేరు సంపాదించుకున్న ఆయన లేక పోవటంకార్మిక లోకానికి తీరని లోటుగా భావిస్తున్నామని చెప్పారు ఆయన కుటుంబానికి చిట్టివలస జూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం నాయకులు,ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ మునకాల ఆదినారాయణ రెడ్డి, ఏఐటియుసి నాయుకులు పాల్గొన్నారు.

# మాస్టర్ ప్లాన్ పై చౌకబారు ఆరోపణలు మానుకో..



సీతమ్మధార : వీఎంఆర్ ఏ మాస్టర్ ప్లాన్-2041 పై చౌకబారు ఆరోపణలను మానుకోవాలని జనసేన నాయకుడు మూర్తియాదవు వైఎస్సార్‌సీపీ 22వ వార్డు అధ్యక్షుడు పీతల గోవింద్ హితవు పలికారు. 24వ వార్డులోని పార్టీ నాయకుడు గుడ్ల భాస్కరరెడ్డి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరాభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ రూపకల్పన జరుగుతోందే తప్ప.. ఏ ఒక్కరి సొంత అజెండాలో జరగదన్నారు. ఇది నగర మాస్టర్ ప్లాన్ కాదని.. రాజ్యసభ సభ్యుడు వి.విజయ సాయిరెడ్డి మాస్టర్ ప్లాన్ అని మూర్తియాదవ్ మతిలేని ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు. వైఎస్సా రసీపీ నాయకుడు వాసుపల్లి జానికి రామ్ మాట్లాడుతూ భీమిలి ఐఎన్ఎస్ కళింగ దాటిన తర్వాత మాస్టర్ ప్లాన్ రోడ్డును ఇష్టానుసారంగా మార్చేశారని మూర్తియాదవ్ చేసిన ఆరోపణలను ఖండించారు. అవగాహన లేకుండా అసత్య ఆరోపణలు చేసేవిశాఖ ప్రజలు చూస్తూ ఊరు కోరని, ఎంపీ విజయసాయిరె డ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని మూర్తియా దవను ఆయన హెచ్చరించారు. నెడ క్యాప్ మాజీ డైరె క్టర్ ధర్మాల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రజాప్రతి నిధులు, ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించిన అనంతరం మాస్టర్ ప్లాన్ ఆమోదం పొందిందన్నారు. రాజకీయ లబ్ది కోసం ఎంపీ విజయసాయిరెడ్డిపై విమర్శలు చేయడం సరికాదన్నారు. పార్టీ యువజన కార్యదర్శి గుడ్ల అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# డిఎస్ఎన్ఎల్‌యు అడ్మిషన్లు ప్రారంభం



సబ్బవరం : కామన్ లా అడ్మిషన్ టెస్ట్ ( క్లాట్) 2021 - పీజీ, మరియు యూజీ కోర్సు లకు జరిగిన ప్రవేశ పరీక్ష ద్వారా డిఎస్ఎన్ఎల్‌యు ఎంచుకున్న విద్యార్థుల మొదటి సంవత్సర ప్రవేశ ప్రక్రియ నేడు ప్రారంభించారు. నేడు మొదటి ప్రవేశం పొందిన విద్యార్థుల తో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రో. ఎస్.సూర్య ప్రకాష్ మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. నేటినుండి 15 రోజుల పాటు ఈ అడ్మిషన్ల ప్రక్రియ జరుగుతుంది.ఆన్లైన్ లో విద్యార్థుల సర్టిఫికెట్ లను పరిశీలించి అడ్మిషన్లను ధృవీకరిస్తారు. మొదటి రోజు 25 మంది యూజి, 15 పిజి విద్యార్థులు అడ్మిషన్లు పొందారు.

# అనాథల ఆకలి తీర్చడంలో ఆనందం
### వైసీపీ నాయకులు తోట వెంకటేష్



అచ్యుతాపురం : అనాథల ఆకలి తీర్చడంలో ఆనందంతో పాటు ఆత్మసంతృప్తి ఉంటుందని మడుతూరు వైసిపి నాయకులు తోట వెంకటేష్ అన్నారు. ఆదివారం తోట వెంకటేష్ పుట్టినరోజు పురష్కరించుకొని మండలంలో కొండకర్ల ఇచ్ఛా ఫౌండేషన్ అనాథాశ్రమ పిల్లలకు 2 రోజులకు సరిపడ భోజన సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పుట్టినరోజున శక్తిమేర అనాథలకు సేవ చేస్తున్నాన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మడుతూరు సర్పంచ్ మోటూరు సంజీవ్ , మాజీ సర్పంచ్ శనివాడ జువ్వాలనాయుడు మాట్లాడుతూ తోట వెంకటేష్ తన పుట్టినరోజు పురష్కరించుకొని అనాథలను ఆదుకోవడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎమ్ శ్రీనివాసులు, పెద్దలు, ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు మధుతుగ్నైట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యం లో ఆత్మీయ స్నేహ సన్మాన మహెూత్సవ ఆధ్యాత్మిక కార్యక్రమం



విశాఖపట్నం : ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యం లో సోమవారం ఆత్మీయ స్నేహ సన్మాన మహెూత్సవం అనే ఆధ్యాత్మిక కార్యక్రమం జరిగినది గత 40 సం ల నుండి జ్ఞాన మరియు రాజయోగ అభ్యాసం చేస్తూ తమ జీవితాన్ని చాలా ఉన్నతం గా చేసుకున్నటువంటి

మహెూన్నతనమైన వ్యక్తులకు బ్రహ్మకుమారీస్ శాంతిపురం శాఖ తరపున సన్మాన కార్య క్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయనగరం బ్రహ్మకుమారీస్ శాఖ ఇంచార్జ్ అయినటువంటి రాజయోగిని బికె.అన్నపూర్ణ అక్కయ్య విచ్చేసినారు. ఈ 40 సం.. ల నుండి ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తూ శాంతి మరియు సుఖ వంతమైన జీవనాన్ని గడుపుతూ అనేక మందికి ఈ మార్గాన్ని చూపించి అనేకుల జీవితాలలో సుఖ శాంతులు నింపేటటువంటి సేవ చేసిన వారిని అభినందించారు మరియు సన్మానం చేశారు. శాంతిపురం శాఖ ఇంచార్జ్ బికె, వేణి అక్కయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ జీవితం లో మంచి నడవడికను అలవర్చుకొని ఇతరులకు కూడా ప్రేరణా మూర్తులుగా అవ్వాలని సూచించారు. ఈ కరోనా సమయంలో తమ ఇంట్లోనే ఉంటూ భగవంతుణ్ణి స్మృతి చేస్తూ కరోనా సూచనలను తప్పక పాటించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలోఇంకా ఎంవీపీ సెంటర్ ఇంచార్జ్ అయిన సత్యవతి రమ అక్కయ్య మరియు బికె సోమేశ్వరి అక్కయ్య, లలిత అక్కయ్య అనేక మంది బ్రహ్మ కుమారి, కుమారులు పాల్గొన్నారు.

## ఏయూ గౌరవ ఆచార్యులుగా
# డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతిని అభినందించిన
## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



లక్ష్మీ పార్వతిని అభినందిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

ఆంధ్రవిశ్వవిద్యాలయం : గౌరవ ఆచార్యురాలిగా(హానరరీ ప్రొఫెసర్) తెలుగు, సస్కృత అకాడమి చైర్ పర్సన్ డాక్టర్ నందమూరి లక్ష్మీ పార్వతి నియమితులయ్యారు. సోమవారం వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ దీనికి సంబంధించిన ఉత్తర్వులను డాక్టర్ లక్ష్మీ పార్వతికి అందజేశారు. ఏయూ తెలుగు, సంస్కృత విభాగాలకు గౌరవ ఆచార్యురాలిగా నియమించడం పట్ల ఆమె కృజజ్ఞతలు తెలియజేశారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని కార్యాలయంలో కలసి విశ్వవిద్యాలయానికి, తెలుగు, సంస్కృత భాషల వికాసానికి కృషిచేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో....

వర్సిటీ రెక్టార్ ఆచార్య కె.సమత, తెలుగు విభాగాధిపతి ఆచార్య జర్రా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి అభివృద్ధికి సంపూర్ణ మద్దతు
### - ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ కు సీఎం జగన్ హామీ



అమరావతి : అనకాపల్లి శాసనసభ్యులు గుడివాడ అమర్నాధ్ సోమవారం ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసి 500 కోట్ల రూపాయలతో నిర్మించ బోవు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సమస్య పరిష్కారం కొరకు, ఎన్టీఆర్ హాస్పిటల్లో స్టాఫ్ మరియు మౌళిక వసతులు కోసం, ప్రజల అవసరాలకు అసౌకర్యముగా ఉన్న ఏం ఆర్ ఓ ఆఫీస్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, మునిసిపల్ జోనల్ కార్యాలయం, కోర్ట్ భవనాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునీకరణ కోసం, శారదా నదిపై పెరంటాలపేట లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణ పనుల కొరకు మరియు ఇతర నియోజకవర్గ సమస్యలని సీఎం దృష్టికి తీసుకువెల్లగా దానికి సీఎం సానుకూలంగా స్పందించి అనకాపల్లిని ప్రగతి పధంలో నడుపుటకు పూర్తిసహకరం అందిస్తాననీ హామీ ఇవ్వడం జరిగినది అని మన శాసనసభ్యులు గుడివాడ అమర్నాధ్ మీడియాకి తెలియజేసారు.

# విజయభాను సంపాదకీయం

## జల, విద్యుత్ విధానకర్త

దేశ జలవనరుల అభివృద్ధిపై స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యానంతరం అంబేద్కర్ ఆలోచనలు విశేషంగా దోహదపడిన సంగతి వెలుగులోకి రాలేదు. ఆయన రచనల సంపుటాల్లో కూడా ఇవి చోటుచేసుకోలేదు. 2015లో తెలుగు అకాడమీ వారు ప్రచురించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రసంగాలు రెండవ సంపుటిలో ఈ అంశంపై నాలుగు ప్రసంగ వ్యాసాలు చోటుచేసుకున్నాయి. అంతకు చాలాకాలం పూర్వమే 1993లో కేంద్ర జలసంఘం వారు 'అంబేద్కర్ కంట్రిబ్యూషన్ టు వాటర్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్' అనే శీర్షికతో ఒక సమగ్రమైన పుస్తకాన్ని వెలువరించారు.

దేశ జలవనరుల అభివృద్ధిపై పాలసీల రూపకల్పనలో అంబేద్కర్ కృషి పెద్దగా చర్చకు రాకపోయినప్పటికీ అత్యంత ప్రాముఖ్యం కలిగినది. అంబేద్కర్ రెండు సందర్భాల్లో ప్రత్యక్షంగా పాల్గొని జల వనరుల అభివృద్ధి పాలసీలను రూపొందించడంలో కీలకపాత్ర పోషించారు. ఒకటి 1942- 46 మధ్యకాలంలో వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సెల్‌లో కార్మిక, పరిశ్రమలు, సాగునీరు, విద్యుత్ శాఖలను నిర్వహించినప్పుడుబీ రెండవది 1947- 52 మధ్యకాలంలో నెహ్రూ మంత్రి వర్గంలో న్యాయశాఖా మంత్రిగా పనిచేసినప్పుడు, జలవనరుల అభివృద్ధికి సంబంధించిన పాలసీలను రూపకల్పన చేయడంలో తన శాఖలకు మార్గనిర్దేశనం చేశారు. 1937లో భారత ప్రభుత్వం కార్మికశాఖను ఏర్పాటుచేసినప్పుడు పరిశ్రమలు, సాగునీరు, విద్యుత్ ఇతర ప్రజా పనుల విభాగాలు కూడా కార్మికశాఖ పరిధిలోనే ఉండేవి. కాబట్టి సాగునీరు, విద్యుదుత్పత్తి, జలవిద్యుత్ ఉత్పత్తి విధానాల రూపకల్పనను 42-46 మధ్య కార్మికశాఖ ఇంఛార్జిగా ఉన్న అంబేద్కర్ చూసుకోవాల్సి వచ్చింది. ఆ క్రమంలో పాలసీ పరమైన అనేక నిర్ణయాలు తీసుకున్నారు. వాటి ఫలితంగా ఈ కింది ప్రణాళికలు రూపొందాయి.

జలవనరుల అభివృద్ధి, విద్యుత్ ఉత్పత్తికి దేశమంతటికీ వర్తించే నిర్దిష్ట పాలసీ రూపకల్పన: ఈ రెండు అంశాలపై సాంకేతిక, పరిపాలనా అంశాలు పర్యవేక్షించడానికి ప్రత్యేకమైన సంస్థలను ఏర్పాటు చేశారు. నాడు అట్లా ఏర్పాటైనదే సెంట్రల్ వాటర్ వేస్, ఇరిగేషన్ నేవిగేషన్ కమిషన్ (సీడబ్ల్యూఐఎన్‌సీ). అన్ని రాష్ట్రాలు, ప్రావిన్స్‌ల ప్రభుత్వాల అంగీకారంతో 1945 ఏప్రిల్‌లో ఈ కమిషన్ ఏర్పాటైంది. ఈ మాతృ సంస్థ నుంచే ఇప్పుడున్న కేంద్ర జల సంఘం, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ పవర్ మొదలైన సంస్థలు, కేంద్ర విద్యుత్ అథారిటీ ఆ తర్వాతకాలంలో ఏర్పాటైనాయి. కేంద్రం, రాష్ట్రాల నిర్వహణలో ప్రధాన నదీజలాల అభివృద్ధికి అథారిటీలను (River Vally Authority) ఏర్పాటుచేయడం కూడా కీలక నిర్ణయం. ఈ కారణంగానే బీహార్, బెంగాల్ రాష్ట్రాల్లో దామోదర్ రివర్ వ్యాలీ అథారిటీ, ఒడిశా రాష్ట్రంలో సోన్ రివర్ వ్యాలీ అథారిటీ, మహానదీ రివర్ వ్యాలీ అథారిటీలు ఏర్పడినాయి. అట్లానే సెంట్రల్ ప్రావిన్స్‌లో చంబల్ రివర్ వ్యాలీ అథారిటీ కూడా ఏర్పాటైంది. మహానది, సోన్ లాంటి అనేక చిన్నా పెద్ద నదులు ప్రవహిస్తున్న ఒడిశా రాష్ట్రం అన్నిరంగాల్లో వెనుకబడిపోవడం పట్ల అంబేద్కర్ అనేకసార్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఒడిశాలో నదీజలాల అభివృద్ధిపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టారు. 1945 నవంబర్ 9న కటక్‌లో ఒడిశా నదుల అభివృద్ధిపై జరిగిన సదస్సులో తన అభిప్రాయాలను వెల్లడించారు. ఏ ఇతర ప్రాంతానికి తీసిపోని సహజ వనరులున్న ఒడిశా ఇంకా ఎంతమాత్రం అట్లాగే ఉండటానికి వీల్లేదు. బొగ్గు, ఇనుప ఖనిజం, గ్రాఫైట్, బాక్సైట్, సున్నపురాయి, మైకా, వెదురు, కలప లాంటి ప్రాధాన్యం కలిగిన సహజవనరులెన్నో ఒడిశాలో ఉన్నాయి. వీటికిమించి అతి ముఖ్యమైన జల సంపద ఒడిశా ప్రత్యేకత. మహానది, బ్రాహ్మణి, వైతరణి నదులు, వాటి ఉపనదుల సముదాయం కటక్, పూరీ, బాలసోర్ జిల్లాల్లో 8 వేల చదరపు మైళ్ల మేర విస్తరించి ఉన్నాయి.



విశాఖపట్నం పర్యటనలో భాగంగా స్థానిక గవర్నర్ బంగ్లా లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు అకాడమి చైర్ పర్సన్ నందమూరి లక్ష్మీ పార్వతి ని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్‌సీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి, యువశ్రీ, వాసుపల్లి మసేనమ్మ.

## ఆర్డబ్ల్యూఎస్&ఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామారావు పదవీ విరమణ సభ లో కాంట్రాక్టర్ల ఆత్మీయ వీడ్కోలు



విశాఖపట్నం: విశాఖపట్నం ఆర్డబ్ల్యూఎస్ & ఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పదవీ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి శనివారం రిటైర్మెంట్ అయిన సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ అండ్ ఎస్ కాంట్రాక్టర్లు అందరూ కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంట్రాక్టర్లు మాట్లాడుతూ వృత్తిరీత్యా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పని చేసిన గుణుపూరు రామారావు ఎంతోమందికి తమ సహాయ సహకారాలు అందజేశారని, ఎన్నో ప్రాజెక్టులకు నాంది పలికారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు ఎం సత్యనారాయణ, అప్పన్న, ఈశ్వరరావు, జె డి ఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత అంపోలు జగదీష్, వర్మ రాజు, సన్యాసిరావు, కే శివాజీ, పైడిరాజు, సూర్యనారాయణ, అక్కు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



*విశాఖపట్నం పర్యటన లో భాగంగా విశాఖపట్నం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, విశాఖపట్నం కళింగ సంఘం అధ్యక్షులు, కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి లను ప్రముఖ రియల్ వ్యాపార సంస్థ రంజిత్ ప్రాపర్టీస్ & డెవలపర్స్ కార్యాలయంలో ఇరువురిని రంజిత్ ప్రాపర్టీస్ అండ్ డెవలపర్ అధినేత అన్నెపు రంజిత్ కుమార్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి నంబాల రాజేష్ కుమార్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్స్ సనపల రవీంద్ర భరత్, పైడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.*

## ఉపాధి బకాయిలు చెల్లించాలని టీడీపీ నాయకుల ఆందోళన



అనంతగిరి : మండలంలో గల జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులన్నిటికీ వెంటనే బకాయిలు చెల్లించాలని ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి అని మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ కూడలి నుంచి మండల టిడిపి నాయకులు ర్యాలీగా మండల ప్రజాపరిషత్ కార్యాలయం పెల్లి నినాదాలు చేశారు చేసిన పనులకు వెంటనే బకాయిలు చెల్లించాలని 150 రోజులు పని దినాలు కల్పించాలని కొత్తవారికి పనులు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మండల్ ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు మోస్య జోగులు, చందర్రావు, బిడ్డ లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్, మండల ముఖ్య నాయకులు రంజిత్, శంకర్రావు, భీమన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ బకాయిలు చెల్లించాలని ఎంపిడిఓకు వినతి



పరవాడ:మండలంలోని జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి సంబంధించిన గ్రాంట్ల ను విడుదల చేయాలని కోరుతూ స్థానిక తెలుగుదేశం నాయకులు పరవాడ ఎంపీడీఒ హేమ సుందరరావుకి సోమవారం వినతిపత్రం అందజేసారు. ఇందులో భాగంగా మండలంలో 14 గ్రామ పంచాయతీలలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా వివిద రకాల పనులను చేపట్టి వాటిని పూర్తి చేసి సుమారు రెండున్నర సంవత్సరములు అయినప్పటికి బిల్లులు చెల్లింపు జరగలేదని,ప్రభుత్వ దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన ఎటువంటి స్పందన లేదని ఈ విషయమై గౌరవ ఆంధ్రప్రధేశ్ హైకోర్టును ఆశ్రయించగా రాష్ట్ర ప్రభుత్వానికి జూలై 31 తేదీ నాటికి పనులకు సంభందించి బకాయిలను పూర్తిగా చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయినప్పటకి ఎటువంటి చెల్లింపులు జరపలేదని ,కోర్టు ఆధేశాలు ఇచ్చినప్పటికి చెల్లింపులు జరపకపోవడం కోర్టుదిక్కరణ నేరం కిందకు వస్తుందని,ఈ విషయాన్ని మరలా కోర్టు వారికి తెలియజేయడం జరుగుతుందని,కాబట్టి తక్షణమే ఉపాధిహామీ బిల్లుల చెల్లింపులు చేయాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి సభ్యులు పైలా జగన్నాధరావు,పరవాడ పరవాడ జెడ్పీటీసి అభ్యర్థి అట్టా సన్యాసి అప్పారావు,ఈ బోనంగి సర్పంచ్ బొద్దపు శ్రీనివాస్ కాసులు,మాజీ సర్పంచ్ లు గొర్లి కనకారావు, రాయవరపు దేముడు,తేలు చలపతిరావు,పైల చిన అక్కునాయుడు,గొరుపూటి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ఐ.టి.డి.ఎ పాడేరు ధర్నాకు పెద్ద ఎత్తున తరలి రావాలి : యుటిఎఫ్ పిలుపు



అనంతగిరి : అనంతగిరి మండలంలో గల ఉద్యోగ, ఉపాధ్యాయులు 4.08.2021 న గిరిజన సంక్షేమ శాఖ ఉద్యోగుల సమస్యలపై జరిగే ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని మనవి ప్రచార కార్యక్రమంలో యుటిఎఫ్, జిల్లా సహ అధ్యక్షుడు శెట్టి రాంబాబు అనంతగిరి అధ్యక్షుడు పుడిగి దేముడు, కమిడి.రఘు హపి.వి.రమణ, నగేష్ పడాల్ తడబారికి.సుబ్బారావు, మల్లేశ్వర రావు, సిరగంలచ్చన్న పిలుపు నివ్వడం జరిగింది.

## జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద పనిచేసిన వారికి కూలి డబ్బులు చెల్లించాలి : తెలుగుదేశం నాయకులు జోగులు

అనంతగిరి, మండల కేంద్రంలో సోమవారం తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనిచేసిన లబ్ధిదారులకు గత ఏడు నెలల నుంచి డబ్బులు చెల్లించలేదని వెంటనే ప్రభుత్వము డబ్బులు చెల్లించాలని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు లబ్ధిదారులు సంత బయలు నుంచి అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం నకు ఊరేగింపు గా చేరుకుని మండలపరిషత్ అభివృద్ధి అధికారి నగేష్ కు వినతి పత్రము సమర్పించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జోగులు ఆనంద్ పాల్గొన్నారు.

# ఉక్కు పరిరక్షణే ధ్యేయం




విశాఖసిటీ : ఎందరో ఉద్యమ వీరుల త్యాగఫలం విశాఖ స్టీల్ ప్లాంట్ దానిని ఎలా అమ్మేస్తారు అంటూ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు . . స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నగర మేయర్ ఇచ్చిన పిలుపుకు మంచి స్పందన లభించింది. సోమవారం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద విశాఖ నగర మేయర్ ఆధ్వర్యంలో కార్పొరేటర్లు అఖిలపక్ష కార్మిక నాయకులు, కార్మికులతో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో నగర నడిబొడ్డున ఏర్పాటు చేసిన ఉక్కు పోరాట సభ దద్దరిల్లింది. మేయర్, కార్పొరేటర్లు ఉద్యమాన్ని ఘోరెత్తించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేస్తే ఊరుకోబోమని తేల్చి చెప్పారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ, స్టీల్ ప్లాంట్ అమ్మే దెవడ్రా కొనే దేవడ్రా అంటూ నినదిం చారు. ఈ నిరసన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర మంత్రి అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయడం కేంద్ర ప్రభుత్వానికి తగదన్నారు. విశాఖపట్నానికి తలమానికమైన విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని విన్నవించారు. ఈ సందర్భంగా నగర మేయర్ హరి వెంకట కుమారి మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో 32 మంది త్యాగాల ఫలితంగా ఏర్పడిన ఉక్కు.. ఇకపై విదేశీపరం కానుంది. దీంతో మరోసారి కార్మిక సంఘాలు ఆందోళనబాట పట్టాయి. ఉక్కు నిరసనలు తీవ్ర స్థాయిలో ఎగిసిపడుతున్నాయి. ప్రైవేటీకరణను వెనక్కు తీసుకోవాలని ఆంధ్రులంతా ముక్తకంఠంతో కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నారు. అయినా ఆ ఆవేదన కేంద్రం చెవిన పడడం లేదని అన్నారు. విశాఖ ఉక్కు పోరాటంలో విశాఖ వాసులుగా, స్థానిక కార్పొరేటర్లు గా తన మద్దతు తెలపడంతో పాటు మేము సైతం అంటూ నిరసనలో పాల్గొనడం జరిగిందన్నారు. అయితే ఉక్కు ఉద్యోగుల నిరసనలకే పరిమితం కాకుండా తమ పనితనంతో సత్తా చూపుతున్నారు. కార్మికులు, సిబ్బంది, అధికారులు ఉత్పత్తిని పెంచి స్టీల్ ప్లాంట్ ను లాభాల బాట పట్టించవచ్చని కేంద్రానికి తెలిసేలా చేయాలని అనుకుంటున్నారు. దానికి ఉదాహరణ కరోనా సమయంలో ఆక్సిజన్ లేక అల్లాడి పోతున్న సమయంలో విశాఖ ఉక్కు కార్మికులు తమ సత్తా చాటారని అన్నారు. విశాఖ ఉక్కు నష్టాల్లోకి వెళ్లడానికి ప్రధాన కారణం మూలధనం అప్పులపై 14 శాతం వడ్డీ చెల్లించడం.. సొంత గనులు లేకపోవడమే అంటున్నాయి కార్మిక సంఘాలు. ఇలాంటి సమయంలో సొంతగనులు కేటాయించి విశాఖ ఉక్కుకు అండగా నిలబడాల్సిన కేంద్రం.. ప్రైవేటీకరణ చేయడంపై మండి పడ్డారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. తన పిలుపు మన్నించి విచ్చేసిన కార్పోరేటర్లకు, నాయకులకు పేరు, పేరునా ధన్యవాదాలు తెలిపారు.

### విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన ధర్నా లో పాల్గొన్న కె కె రాజు




విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న నిరసన దీక్షకు మద్దతుగా సోమవారం విశాఖ లో జి.వి.ఎం.సి ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు తో కలిసి నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. ఈ దీక్షలో మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నెడ్ క్యాప్ చైర్మన్ మరియు ఉత్తరనియోజకవర్గం సమన్వయకర్త కె.కె రాజు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్ రావు,కఠారి అనిల్ కుమార్ రాజు, సాడి పద్మ రెడ్డి, తో పాటు అన్ని వార్డుల కార్పొరేటర్లు పాల్గోన్నారు. ఈ సంద్భంగా కె కె రాజు మాట్లాడుతూ కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం కార్పొరేట్ కంపెనీలు కొమ్ము కాసెందుకు విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఈ దుర్మార్గపు చర్యను వ్యతిరేకిస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మరియు విశాఖలోని జీవీఎంసీ కార్యాలయం ఎదుట గాంధీ బొమ్మ వద్ద నిరసన ధర్నా చేయడం జరుగుతుందని అన్నారు. ఢిల్లీలో జరిగే శాంతియుతంగా ధర్నాను అడ్డుకునేందుకు బీజేపీ ప్రభుత్వం అనేక రకాలుగా వారికి అడ్డంకులు సృష్టిస్తున్నారని ఇలాగే జరిగితే భారతదేశం ప్రజలందరూ ఏకమై ప్రభుత్వ ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తారని అన్నారు, ఇప్పటికైనా బిజెపి నాయకులు బీజేపీ ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు కళ్లు తెరుచుకుని విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్ పరం కాకుండా చూడాలని అన్నారు.

# సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

## ఇద్దరు సచివాలయ సిబ్బందికి ఛార్జ్ మెమోలు జారీ



పాడేరు : గామ సచివాలయ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామని ఐటిడిఎ పిఓ గోపాలకృష్ణ రోనాంకి హెచ్చరించారు. పాడేరు మండలం చింతలవీది సచివా లయాన్ని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన రికార్డులనుపరిశీలించారు.సిబ్బంది హాజరు పట్టిక తనిఖీ చేశారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్ పి అనిల్ కుమార్, డిజిటల్ అసిస్టెంట్ బి.మహేశ్వరమ్మ విధులకు హాజరు కాలేదు అని హెచ్ ఆర్ ఏం ఎస్ లో సెలవు నమోదు చేయలేదని గుర్తించి మెమో జారీ చేయాలని ఎంపి డిఓను ఆదేశించారు. మహిళ పోలీస్ కె నుకరత్నం మూవ్మెంట్ రిజిస్టర్ నమోదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది క్షేత్ర పర్యటన కు వెళ్ళినపుడు విధిగా మోవ్ మెంట్ రిజిస్టర్ లో నమోదు చేయలని ఆదేశించారు. గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామస్తులకు అందుబాటులో ఉంటూ ప్రతి రోజు 3 గంటలనుండి 5 గంటలవరకు ప్రజల దగ్గర వినతులు స్వీకరించి పరిష్కరం చూపాలని అన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగు పరచాలని ఎంపిడిఓనుఆదేశించారు.పారిశుధ్యం పనులు నిర్వహించి సంబంధిత ఫొటోలు,తీసుకున్న చర్య లపై నివేధించాలన్నారు. నిర్మానంలో ఉన్న సచివాలయ భవనాన్ని ఈ నెల 16 నాటికి పూర్తి చెయ్యాలని గిరిజన సంక్షేమ శాఖ కార్య నిర్వహక శాఖ ఇంజినీర్ కెవి యెస్ ఏన్ కుమార్ ని ఆదేశించారు.

# నేటి నుంచి ఇగ్నో పరీక్షలు ప్రారంభం

విశాఖపట్నం : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) జూన్ 2021 లో నిర్వహించాల్సిన వార్షిక పరీక్షలని ఈ నెల 03 వ తారీఖు నుంచి జరపడానికి ఏర్పాట్లు చేసింది. భారత ప్రభుత్వ సూచనలను అనుసరించి చివరి సంవత్సరం మరియు చివరి సెమిస్టర్ పరీక్షలు రాసే విద్యార్థులందరికి ఇప్పుడు పరీక్షలు నిర్వహించబడతాయి. ఈ పరీక్షల కోసం దేశ వ్యాప్తంగా 766 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు వాటిలో 80 పరీక్షా కేంద్రాలు దేశంలోని వివిధ జైళ్లలో ఏర్పాటు చేశారు. విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలో 5 జిల్లాలో 7 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ 7 కేంద్రాలలో సుమారు 2200 మంది విద్యార్థులు పరీక్షలు రాయటానికి సిద్ధంగా వున్నారు. వీరందరికీ హాల్ టికెట్లు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచుతారు. అర్హత కలిగిన విద్యార్థులు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ లోకి వెళ్లి తమ హాల్ టిక్కట్లను డౌన్లోడ్ చేసుకోవాలని దానితో పాటు తమ గుర్తింపు కార్డులతో పరీక్షలకు హాజరు కావాలని ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డా. ఎస్.రాజారావు కోరారు. హాల్ టికెట్లను పొందడంలో ఇబ్బందులు ఎదురైతే వారు సరాసరి పరీక్షా కేంద్రాల వద్ద ఉన్న లిస్టు లలో తమ పేరు సరి చూసుకొని పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ

పరీక్షలు జరిగే నెల రోజుల్లో పరిక్షా కేంద్రాల వద్ద భారత ప్రభుత్వం నిర్దేశించిన విధంగా కోవిడ్ పరిరక్షణ చర్యలు ముఖ్యంగా సామాజిక దూరం పాటించడం, పరిశుభ్రతకు ముప్పు వాటిల్లకుండా తగిన చర్యలు చేపడతారు. విద్యార్థులు కూడా తమ పరిధిలో తాము వ్యక్తిగత శుభ్రత, సామాజిక దూరం పాటిస్తూ పరీక్షలు రాసే క్రమములో ఇతరులకు ముఖ్యంగా సహ విద్యార్థులకు పరిక్షా కేంద్రాల సిబ్బందికి, ఇగ్నో అధికారులకు సహకరించాలని కోరుతున్నారు. మొబైల్ ఫోన్స్ వంటి సాంకేతిక ఉప కరణాలు పరీక్షా కేంద్రాలలోకి అనుమతించబడవు. ఇగ్నో జారి చేసిన గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలి. మరిన్ని వివరాలకు ఉషోదయ జంక్షన్, ఎంవిపి కాలనీ లో వున్న ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రాన్ని లేదా సంబంధిత పరీక్షా కేంద్రాలను ముందుగానే సంప్రదించాలి.

# రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలి

## కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రార్థించిన

### నాగవంశం కార్పోరేషన్ చైర్ పర్సన్ బొడ్డు అప్పలకొండమ్మ, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అప్పలనాయుడు



విశాఖపట్నం : రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయు రారోగ్యాలతో జీవించాలని కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు ఆంధ్రప్రదేశ్ నాగవంశం కార్పోరేషన్ చైర్ పర్సన్ బొడ్డు అప్పలకొండమ్మ, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్య దర్శి అప్పలనాయుడు దంపతులు తెలిపారు. సోమవారం కుటుంబ సమేతంగా తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించు కుని వచ్చిన అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి డైన మిక్ ఆలోచనలతో రాష్ట్రం అభివృద్ధిపథంలో నడుస్తోందని తెలిపారు.అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సాగుతున్న జగన్ పాలన దేశవ్యాప్తంగా అందరినీ ఆకర్షిస్తోందని తెలిపారు. ముఖ్య మంత్రి జగన్ నిండునూరేళ్లు క్షేమంగా జీవించాలని, జనరం జకమైన పాలన అందించాలని స్వామివారిని ప్రత్యేకంగా వేడుకు న్నామని అప్పలనాయుడు దంపతులు తెలిపారు.

# అక్షయ్ పాత్ర ఫౌండేషన్ వారి సహకారంతో

## 35వవార్డు విల్లూరి భాస్కరరావు కార్యాలయంలో నిత్యావసర సరుకులు పంపిణీ



విశాఖపట్నం : సుమారుగా 15 నెలల క్రితం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంను అతలాకుతలం చేస్తోంది కోవిదు-19. ఇలాంటి కష్ట పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పని చేస్తున్న మన ఫ్రంట్ లైన్ సిబ్బంది కి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు కి గుర్తింపు కల్పించాలని కోరుతూ... మన సంక్షేమ సారధి ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశాజ్యోతి వైయస్.జగన్ మోహన్ రెడ్డి ఆలోచనలో భాగంగానే ఉత్తరాంధ్ర అభివృద్ధి ప్రధాత, పెద్దలు, రాజ్య సభ సభ్యులు వి విజయ సాయి రెడ్డి సూచన మేరకు సోమవారం అక్షయ్ పాత్ర ఫౌండేషన్ సహకారంతో ఫ్రంట్ లైన్ వర్కర్లు కి, 35 వ వార్డు వైసీపీ కార్యకర్తలు కి 20 రోజులకు సరిపడా నిత్యావసర వస్తువుల ని అక్షయ్ పాత్ర ఫౌండేషన్ మేనేజర్ ఎదురాజా రామ్మోహన రావు చేతుల మీదుగా 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర్ రావు కార్యాలయంలో అందజేశారు. ముఖ్య అతిథిగా 35వవార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు ఫౌండేషన్ మెంబర్ రామ్మోహన్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా విల్లూరి భాస్కర్‌రావు మాట్లాడుతూ కోవిడ్ క్లిష్ట పరిస్థితుల్లో హరే కృష్ణ మూమెంట్స్ ఆధ్వర్యంలో పేదలకు సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో 39వార్డు కార్పొరేటర్ మహమ్మద్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ న్యాయవాది బైపా అరుణ్ కుమార్ డెబ్భై వ జన్మదినవేడుకలు

విశాఖపట్నం : ప్రముఖ న్యాయవాది బైపా అరుణ్ కుమార్ డెబ్భై వ జన్మదినవేడుకలు సోమవారం న్యాయవాదులు అభిమానుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. అయన కార్యాలయంలో జరిగిన ఈ వేడుకల్లో ఇటీవల జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలిగా ఎన్నికైన కార్పొరేటర్ శశికళను తోటి న్యాయవాదులు అభిమానులు సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ వేడుకలకు హాజరైన ప్రముఖ న్యాయవాది ఐ ఎం అహ్మద్ మాట్లాడుతూ అరుణ్ కుమార్ శిష్యులు ఎంతోమంది న్యాయమూర్తులుగా, పీపీలుగా, ఏపీపీలుగా సమర్థంగా విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. మానవతా విలువలతో కూడిన న్యాయసలహాలు,ఉన్నత రాజకీయ విలువలు ఆయనకే సాధ్యమన్నారు.ఎస్టీ,బీసీ,మైనారిటీ అభ్యున్నతికోసం అలుపెరుగని పోరాటం చేస్తూనే మానవతావాదిగా కొనియాడారు.ఆయన విశాఖ ఉక్కు మనిషిగా అవార్డు నిచ్చిన సంగతి గుర్తుచేశారు.సర్దార్ వల్లభ భాయ్ తరువాత ఆయనకే ఉక్కుమనిషిగా గుర్తింపు ఉందన్నారు. కార్పొరేటర్ శశికళ మాట్లాడుతూ గురువు అరుణ్ కుమార్ ఆశీస్సులతోనే తనకు గుర్తింపు లభించిందన్నారు.బైపా అరుణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూడవ దశ కోవిడ్ నుంచి ప్రజలను కాపాడేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎన్నో కార్పొరేషన్లకు చైర్మన్ లను,డైరెక్టర్ లను నియమించిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ లపై అరాచకాలు జరక్కుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఎస్టీ కమిషన్ కు నియమించిన మాదిరిగానే ఎస్సీ కమిషన్ కు కూడా చైర్మన్ ను నియమించాలని కోరారు.విశాఖ ను పరిపాలనా రాజధానిగా ప్రకటించిన నేపథ్యంలో విశాఖ జిల్లా కోర్టు ను అభివృద్ధి చెయ్యాలని కోరారు. తెలుగువాడైన భారత ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణకు ఈ సందర్భంగా శుభాభివందనాలు తెలిపారు.కోర్టుల కోసమే కాకుండా న్యాయవాదుల సంక్షేమం పై కూడా ప్రధాన న్యాయమూర్తి దృష్టి సారించాలని అరుణ్ కుమార్ విజ్ఞప్తి చేసారు.న్యాయవాదులు ప్రజా హక్కులపై కోర్టుల్లో సమర్థంగా పోరాడాలని సూచించారు.అనంతరం జూనియర్ న్యాయవాదులు, అభిమానులు ఆయనతో కేక్ కక్ చేయించి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అభిమానులు ఆయనను పూలవర్షంలో ముంచెత్తారు.ఈ వేడుకల్లో జిల్లా ఎస్టీ,ఎస్సీ, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వీ.చిన్నారావు, గుడివల్లి సుబ్బారావు,పైలా శ్రీనివాస్, వై.శ్రీనివాసరావు,కుంచె మధు, కే.దేముడు,బోసుబాబు, నాగకుమారి,నిర్మల,శంకర రావు, నమ్మి సన్యాసిరావు,సిహెచ్ రామకృష్ణ,జె.వెంకట రాజ్య లక్ష్మి,యడ్ల సుజాత,కే.గణపతి తదితరులు పాల్గొని అరుణ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సమస్యలు పరిష్కారం కి ప్రాధాన్యత

## అర్జీదారుల గూర్చి ఇంఛార్జి ఆర్డీఓ అనిత అధికారులకు సూచన



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : స్పందన లో వచ్చిన దరఖాస్తుల ను పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించాలని నర్సీపట్నం ఇంఛార్జి ఆర్ డీ వో అనిత సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్య క్రమాన్ని నిర్వహించారు.డివిజన్ స్థాయిలో గల పలు మండలాల నుండి ప్రజలు వచ్చి తమ సమస్యలను ఆర్ డీ వో కు విన్నవించుకొన్నారు. ఈ సందర్భంగా ఆర్ డీ వోమాట్లాడుతూ ఫిర్యాదు దారుల సమస్యలనుపరిష్కరించడానికే స్పందన కార్యక్రమాన్ని పెట్టడం జరిగిందని, పిటిషన్లు ను సంబంధిత శాఖల అధికారులకు పరిశీలనా నిమిత్తం పంపి సత్వర పరిష్కారం చేయడానికి ఆదేశించడం జరుగుతుందన్నారు. నేడు స్పందన లో ఎక్కువగా భూ సంబంధిత సమస్యలపై రాగా, రేషన్ కార్డులు,హౌసింగ్ కు సంబంధించి దరఖాస్తులు వచ్చాయన్నారు. 23 ఫిర్యాదులను అందుకోవడం జరిగిందన్నారు. రావికమతం మండలం గర్నికం గ్రామానికి చెందిన పల్లెల సత్యనారాయణ తన ఫిర్యాదులో పాస్ పుస్తకం ఖాతా నెంబరు మార్చాలిసిందిగా కోరారు. రావికమతం మండలం గర్ణికం గ్రామానికి చెందిన వెలంకాయల కాసులమ్మ సర్వే నెం.124/15 లో 35 సెంట్ల భూమిని తప్పుగా రిజిస్ట్రేషన్ చేశారని, సర్వే నం.ను మార్చాల్సిందిగా కోరారు. గొలుగొండ మండలం పాకాలపాడు గ్రామం రాజాన సూర్యనారాయణ వ్యవసాయ కూలీ పని చేసుకుంటున్నామని 60 సంవత్సరాల క్రితం గ్రామ కంతం భూమిలో తాటాకుల ఇల్లు కట్టుకొని నివశిస్తున్నామని, ప్రస్తుతం అది పాడుపడిపోయిందని, దాని స్థానంలో మిద్దె ఇల్లు కట్టుకోవడానికి అనుమతి ఇవ్వాల్సిందిగా కోరారు. స్పందన కార్యక్రమంలో మండల తహశీల్దార్ జయ, ఆర్‌డీవో కార్యాలయ అధికారులు హాజరయ్యారు.

# వక్ఫ్ బోర్డుపై ఆరోపణలు నిరాధారం : -జిల్లా వక్ఫ్ బోర్డ్ ఇనస్పెక్టర్



కంచరపాలెం : ముస్లిం ల హక్కలను కాలరాస్తున్న, ముస్లిం ఆస్తులను కబ్జా చేయిస్తున్న వక్ఫ్ బోర్డ్ సిఈవో, వర్క్ ఇన్ స్పెక్టర్ లపై తక్షణమే శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని యారాడా మోకాసదార్స్ దర్గా షరీఫ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహయక కార్యదర్శి సయ్యద్ నజీర్ ఇటివలే జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టిన నేపథ్యంలో వక్ఫ్ బోర్డ్ ఇనస్పెక్టర్ అహ్మద్ స్పందించారు. ఈ మేరకు వక్ఫ్ బోర్డు సీ.ఈ వో షేక్ అలీమ్ బాషా అదేశాల మేరకు వక్ఫ్ బోర్డ్ ఇనస్పెక్టర్ అహ్మద్ సోమవారం ఒక ప్రకటన చేస్తూ వక్ఫ్ బోర్డుపై ఆరోపణలు నిరాధారమని ఖండించారు. యారాడ గ్రామంలో వక్ఫ్ బోర్డుకు సంబంధించిన సంస్థలు ఉన్నాయని, వన్ టౌన్ లో ఆలంగిర్ మస్జిద్ (టాప్ అఫ్ దిహిల్ దర) ఉందని, దాని అనుసంధాన భూములు ఎకరా 2162.44 సెంట్లుగా యారాడ వక్ఫ్ భూములుగా ఏ.పి.గజిట్ నెం:47 లో 101 వరుస సంఖ్యలో 1961లో నమోదుకాబడినదని తెలిపారు. అలాగే ఎనిసెంట్ మస్జిద్ (టాప్ అఫ్ ది హిల్) డాల్ఫిన్ నోసే మాస్క్ గా, డాల్ఫిన్ నోస్ గ్రామం, గాజువాక మండలం వక్ఫ్ భూములుగా ఏ.పి.గజిట్.47 లో 94 వరుస సంఖ్యలో 1961లో నమోదు చేయబడిందని పేర్కొన్నారు. చిల్లా షేక్ ఫరీద్ షక్కర్ గంజ్, రెండు దర్గాలు వక్ఫ్ బోర్డ్ చట్టం సెక్షన్-3 ఆర్(ఐ) అఫ్ 1995 ప్రకారంగా ఈ దర్గలు వక్ఫ్ పరిధిలో ఉన్నాయని వెల్లడించారు. సదరు యారాడ సర్వీస్ ఇనాం భూములు వ్యక్తి గత ఇనాం భూములుగా చూపుతున్నారని ఈ విషయంపై రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ తదుపరి చర్యలు చేపట్టడం జరిగినదని పేర్కొన్నారు. చిల్లా షేక్ ఫరీద్ షక్కర్ గంజ్, డాల్ఫిన్ నోసే గ్రామంలో దర్గాలు వక్ఫ్ బోర్డ్ చట్టం సెక్షన్ 3 అఫ్ 1995 ప్రకారం వక్ఫ్ బే యుజర్ ఆయా ఉన్నవని వెల్లడించారు. వీటి పై వస్తున్న ఫిర్యాదులు పరిశీలించి రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ సీ.ఈ.వో, వక్ఫ్ బోర్డు చట్ట ప్రకార చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న దర్గాలలో సర్వమత సమ్మేళనంతో నిర్వహించుకుంటూ వస్తున్నారని, దీనిలో ఎ ఒక్కరికి రాష్ట్ర వక్ఫ్ బోర్డు తరుపున అబ్యంతరాలు జరుపలేదని స్పష్టం చేసారు . రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ వక్ఫ్ ఆస్తుల పర్యవేక్షణకు అద్యదిక ప్రాముఖ్యత చూపడం తమ కర్తవ్యమన్నారు. దర్గా లో హుండి లో కానుకల వివరాలు రెవిన్యూ, పోలీస్ సమక్షంలో నిబందనల ప్రకారంగా తెరిచి అ నిధులు దర్గా అభివృద్ధి కొరకు దుర్గా మేనేజ్మెంట్ ఎకౌంటులో జమచేయడం జరిగిందని వివరించారు. వక్ఫ్ ఆస్తులు ఎవ్వరి వ్యక్తిగత ఆస్తులు కావని ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు.

# అర్బన్ పీహెచ్సీలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

- బలిఘట్టం లో ఘన స్వాగతం ఏర్పాటు చేసిన జీఎన్ఆర్
- హాజరైన నూతనంగా ఎన్నికైన రెండవ వైస్ చైర్మన్ తమరాన అప్పల నాయుడు



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : అర్బన్ పీహెచ్సీలకు శంకుస్థాపనకు బలిఘట్టం విచ్చేసిన ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కు వైయస్సార్ సిపి నాయకులు గుడిబండ నాగేశ్వర రావు భారీ స్వాగత ఏర్పాట్లు చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంకి ఏఈ లు శ్రీనివాసరావు, రవి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఇప్పటికే పనులు చకచకా పూర్తి అవుతున్నాయి. మరి కొద్ది నెలల్లోనే పి.హెచ్.సి అందుబాటులోకి వస్తుందని అంతా ఆశిస్తున్నారు. ఇదిలా ఉండగా,గత నెల జులై 12వ తేదీన నర్సీపట్నం మునిసిపాలిటీ 6వవార్డు గవరవీధిలో అర్బన్ పిహెచ్ సి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. అయితే ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా నిర్మాణాలు చెయ్యొద్దంటూ, ఆ ప్రదేశంలో పిహెచ్ సి కాకుండా కళ్యాణ మండపం కానీ, ప్రభుత్వ కార్యాలయాలు కానీ నిర్మాణం చెయ్యాలంటు అడ్డుకున్నారు. దింతో నాడు మునిసిపల్ వైస్ చైర్మన్ గొలుసు నర్సింహమూర్తి శంకుస్థాపన కార్యక్రమం వాయిదా వేశారు. నేడు మరల పిహెచ్ సి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. అర్బన్ పిహెచ్ సి నిర్మాణంకు శంకుస్థాపన ఏర్పాట్లు చెయ్యొద్దంటూ మరోమారు స్థానికులు అడ్డుకున్నారు. భారీ పోలీస్ బందోబస్తు మధ్య ఎమ్మెల్యే గణేష్ అర్బన్ పిహెచ్ సి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఈ అర్బన్ పిహెచ్ సి నిర్మాణంకై 80 లక్షలు నిధులు కేటాయింపు చేసిందన్నారు. నర్సీపట్నం లో గల గవర వీధి లో 32 సెంట్లు స్థలం ఎంపిక చేసామన్నారు. స్థానిక ప్రజలు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదు అని, ప్రజలకి ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు ఇక్కడ చేపట్టమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుడిబండి ఆదిలక్ష్మి, వైసీపీ నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడు, మునిసిపల్ వైస్ చైర్మన్ గొలుసు నర్సింహమూర్తి, మునిసిపల్ వార్డు వైసీపీ కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి!




ములగాడ : స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని ఉక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ధర్నాకు మద్దతుగా సిఐటియు మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యంలో హెచ్ పి సి యల్ లేబర్ గేట్లు వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు మల్కాపురం జోన్ కార్యదర్శి పి పైడ్రాజు మాట్లాడుతూ ప్రజల ఆస్తి విశాఖ స్టీల్ ప్లాంట్ ని అమ్మడానికి మోడీ ప్రభుత్వం పూనుకోవడం దుర్మార్గం అని అన్నారు. ప్రజల ఆస్తి అమ్మడానికి మోడీ ఎవరు? అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు 32 మంది ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఎట్టిపరిస్థితుల్లోనూ అమ్మితే సహించమని అన్నారు. పోరాటాలు విచ్ఛిన్నం చేయడానికి కార్మికుల ఉద్యోగాలు తొలిగిస్తామని భయపెట్టడం దుర్మార్గమన్నారు. మోడీ మొండి వైఖరిని విడనాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మల్కాపురం జోన్ అధ్యక్షుడు పెంటా రావు, నరేష్ ,రమణ , బి ఎస్ ఆర్ మూర్తి 'కోటి, ఆర్ . వి రమణ ,తదితర్లు పాల్గొన్నారు.

## క్యాన్సర్ రోగి కి సినీ హీరో మంచు మనోజ్ ఆర్థిక సాయం



గాజువాక: విశాఖ విచ్చేసిన సినీ హీరో మంచు మనోజ్ గాజువాకకు చెందిన క్యాన్సర్ రోగికి ఆర్థిక చేయూత నందించారు. విశాఖపట్నం ఎయిర్పోర్ట్ కు చేరుకొన్న సినీ హీరో మంచు మనోజ్ ఏఎన్ఆర్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో...

మంచు మనోజ్ అభిమానుల సంఘం వైజాగ్ ప్రెసిడెంట్ బాలు చేతుల మీదుగా 20 వేల రూపాయల నగదును బ్రెయిన్ క్యాన్సర్ వచ్చి బాధపడుతున్న సురేష్ అమ్మకు వైద్య ఖర్చుల నిమిత్తం సురేష్ కు అందజేసారు. హీరో మంచు మనోజ్ ఎం ఎన్ ఆర్ హెల్పింగ్ హాండ్స్ మెంబర్స్ తరపున, ఫ్యాన్స్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉపాధి హామీ పదకం పెండింగ్ బిల్లులు చెల్లించాలని

# టీడీపీ భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కోరాడ రాజబాబు వినతి పత్రం



భీమునిపట్నం : జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో మినీ గోకులాల పథకం కింద పశువుల షెడ్లు నిర్మించుకున్న చిన్న సన్నకారు రైతుల బిల్లుల మంజూరుకోసం రెండేళ్లనుంచి ఎదురు చూస్తున్నా నిధులు విడుదల చేయడంలో వైసీపీ ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తుందో చెప్పాలని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ కోరాడ రాజబాబు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక టిడిపి కార్యాలయం లో సోమవారం ఆయన మాట్లా డుతూ జాతీయ ఉపాధి హామీ పథకం యొక్క పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరుతూ భీమిలి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ వెంకట రమణ కు వినతిపత్రం అందజేసారు. గత మూడేళ్ళ క్రితం చిన్న, సన్నకారు రైతుల సంక్షే మార్థం అప్పటి టీడీపీ మినీ గోకులాల పథకం చేపట్టిందని . పాడి పశువుల పెంపకంలో ఆశక్తి ఉన్న రైతులు ఈ పథకానికి దరఖాస్తు చేశారని యూనిట్ విలువలో 10శాతం రైతులు భరిస్తే, 90 శాతం ప్రభుత్వం భరిస్తుందని అన్నారు. జిల్లాలో 500 షెడ్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ వచ్చిందని, పథకం లాభ దాయకంగా ఉంటుందనే నమ్మకంతో రైతులు అప్పులు చేసి షెడ్లు నిర్మించుకున్నారని కోరాడ రాజబాబు అన్నారు. పూర్తయిన షెడ్లకు బిల్లులు క్లియర్ అవుతాయనుకున్న సమ యంలో సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులోకి రావడం, ప్రభుత్వం మారడంతో గత రెండేళ్ల నుండి బిల్లులు వైసీపీ ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిందని, రైతు ప్రభుత్వం అని చెప్పుకున్న మీరు ఎందుకు మినీ గోకులాల బిల్లులు పెండింగులో పెట్టారో సమాధానం చెప్పాలని కోరాడ రాజబాబు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జిల్లా పార్లమెంటరీ రైతు ప్రధాన కార్యదర్శి డి.ఏ.ఎన్.రాజు మాట్లాడుతూ రైతుల గగ్గోలు పట్టని ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైసీపీ ప్రభుత్వమేనని ఎద్దేవా చేశారు. ప్రభుత్వాలు మారితే బిల్లులు పెండింగ్ పెడతారా ఇదేమి ప్రజాస్వామ్యమని అన్నారు. తక్షణమే పెండింగులో ఉన్న మినీ గోకులం బిల్లులను విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో...

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి గంటా నూకరాజు, సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు, మాజీ జెడ్పిటిసి సరగడ అప్పారావు, మాజీ ఎంపిటిసి రాధ కుమారి, పద్మనాభం పార్టీ అధ్యక్షులు, కోరాడ రమణ, నాయకులు మారుపల్లి రాజేంద్రప్రసాద్, బోని రమణ, గజ్జి రాజు, పంతులు, పైలా శ్రీనివాస్, బొడ్డపు శ్రీనివాస్, లంక అప్పల నారాయణ, కొల్లి నారాయణరావు, బోని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాలు ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ అభిషేక్



పాడేరు : చింతలవీధి లో వున్న గ్రామ సచివాలయాలు సోమవారం సబ్ కలెక్టర్ వి.అభిషేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయలలో వాలంటీర్లు విధులకు సక్రమంగా హాజరు కాకపోవడంతో మరియు అటెండెన్స్ రిజిస్టర్ లో ఆబ్‌సెంట్ మార్క్ చేయాలని సెక్రటరీ ని ఆదేశించారు. 17 మంది వాలంటీర్స్ లో 4 మాత్రమే తప్ప మిగతా వాళ్ళు రాకపోవడం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంఛార్జిగా ఉన్న సీక్రెటరీని వారానికి ఒకసారి అయినా చింతలవీధి సచివాలయం సందర్శిం చాలి అన్నారు. అటెండెన్స్ సక్రమంగా నిర్వహిం చడం లేదని వాలంటీర్స్ మరియు సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కుల ధృవీకరణ సర్వే చేయడంలేదని తక్షణమే సర్వే చేయాలని, పాడేరు డివిజన్ లోని పంచాయతీ కార్యదర్శులు వాలంటీర్లకు ప్రభుత్వ పథకాల పై శిక్షణ నిచ్చివారు సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరచాలని అన్నారు.కార్యాలయ రిజిస్టర్లు క్రమబద్ధీకరికరించి వుండాలని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలపై పోస్టర్లు గ్రామ సచి వాలయం బయట ప్రజలకు తెలిసేలా ఉంచాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు.

## వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు కంటిముచ్చు తాతారావు సంతాప సభ



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుల కీర్తిశేషులు స్వర్గీయుల కంచిముచ్చు తాతారావు సంతాప సభ ఏవి న్ కాలేజ్ టౌన్ లో గల కార్తికేయ కళ్యాణ మండపం లో నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథిగా దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, వైసీపీ యువ నాయకులు ద్రోణంరాజు శ్రీ వస్తావ్, కొండ రాజీవ్ గాంధీ, కార్పొరేటర్లు ఊరుకుటి నారాయణ రావు, వేలూరి భాస్కరరావు, అప్పల రత్నం, మాజీ డిఎస్పీ రంగరాజు, దూరదర్శన్ డైరెక్టర్ జయ సుధాకర్, శాంతారామ్, మాజీ కార్పొరేటర్లు కొప్పుల వెంకట్ రావు, ఆలేటి హేమలత, కదరి అప్పారావు, పోతు రాజు, బి.ఉమా మహేష్, సుశీల, మత్స్యకార అధ్యక్షులు పి.ఎస్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం అధ్య క్షులు కొణతాల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ప్రతి ఒక్కరూ తాతారావు తో ఉన్న అనుబంధాన్ని ఈ సభలో పంచుకోవడం జరిగింది. ముఖ్య అతిథులు చేతులమీదుగా తాతారావు చిత్రపటానికి పూల మాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి అంజలి ఘటించిన జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో బీసీ నాయకులు తాతారావు స్నేహి తులు అభిమానులు విచ్చేసి విజయ వంతం చేయడం జరిగింది.

### వివేకానంద సంస్థలో ఘనంగా

## జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు



విశాఖపట్నం : విశాఖ వన్టౌన్లో ఉన్న..శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో.. జాతీయ జెండా రూపకర్త శ్రీ పింగలి వెంకయ్య 145 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి.. పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పేదలకు.. అన్నదానం, వస్త్రదానం చేశారు. చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు.

పింగళి వెంకయ్య గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడని.. సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు కొనియాడారు.

నేటి తరానికి ఆయన ఆదర్శప్రాయుడని, ఆయన అడుగుజాడల్లో నడవాలని.. పిలుపు నిచ్చారు.

ఉమ్మిడి ఎల్లాజీ, భానోజీ రావు, ఈశ్వరరావు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## చిలకలగడ్డ గ్రామ పంచాయతీలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసిన డాక్టర్ సంధ్యారాణి



అనంతగిరి : మండలం చిలకల గెడ్డ గ్రామంలో అంగన్వాడి కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. చిన్న చిన్న వ్యాధులకు చికిత్స చేసి పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సింహాచలం సచివాలయ ఏఎన్ఎం అప్పలకొండ హెల్త్ అసిస్టెంట్ ఆశ వర్కర్ కోటి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఎంపీడీఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన

## పిఏసిఎస్ అధ్యక్షురాలు రామలక్ష్మి



అనంతగిరి : మండల కేంద్రంలోని సోమవారం ఎంపీడీఓ నగేష్ ను ఇటీవలే నూతనంగా బాధ్యతలు చేపట్టిన, పిఏసిఎస్ చైర్ పర్సన్ రామలక్ష్మి, డైరెక్టర్ వరలక్ష్మి మర్యాద పూర్వకంగా కలిశారు.

అనంతరం పీఎసిఎస్ బలోపేతంపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి ఆనంద్, సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు (గుమ్మకోట సర్పంచ్) పాగి, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలంటూ చోడవరంలో టీడీపీ ర్యాలీ

**- కిలోమీటర్ రోడ్డు వేయలేని దుస్థితిలో వైసీపీ - టీడీపీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు**



ఎండిఓ కార్యాలయం వద్ద అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, తెలుగుదేశం నాయకులు

చోడవరం : అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చెల్లించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో చోడవరం పట్టణంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే కె ఎస్ ఎ రాజు, చోడవరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బత్తుల తాతయ్య బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయం నుంచి ప్రధాన రహదారి మీదుగా టిడిపి నాయకులు, కార్యకర్తలు తో కలిసి ర్యాలీగా వెళ్లి ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు నాగ జగదీశ్వరరావు మాట్లాడుతూ అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో నూట ఇరవై కోట్ల రూపాయలు ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు ఉన్నాయని, వాటిని తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం కిలోమీటర్ రోడ్లు వెయ్యలేని పరిస్థితుల్లో ఉందని, పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడంతో ప్రభుత్వం రోడ్లు వేద్దామని టెండర్లు పిలిచినా, బిల్లులు చెల్లిస్తారో చెల్లించరో అనే అనుమానంతో కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఉపాధి హామీ పథకం బకాయి బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు కనిశెట్టి మత్స్య రాజు, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, ముడుసు గోవిందా, చిన్న, దొడ్డి కిషోర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మజ్జి గౌరీ శంకర్, నాగులపల్లి సూర్యనారాయణ, పాలిమేర బాలాజీ, జెట్టి మాణిక్యం, త్రినాథ్, బోర రమణ, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లు త్వరగా పూర్తి చేయాలి

### మాజీ ఎంపీపీ చేకూరి శ్రీనివాసురాజు



అచ్యుతాపురం : ఇళ్లు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని వైసిపి నాయకులు, మాజీ ఎంపీపీ చేకూరి శ్రీనివాసురాజు లబ్ధిదారులకు సూచించారు. సోమవారం ఆయన ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు ఆదేశాలతో వెదురు వాడ జగనన్న కాలనీలో లబ్ధిదారులతో మాట్లాడారు.

జగనన్న ఇళ్లు నిర్మాణంలో మండలంలో మొదటి స్థానంలో ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో వైసిపి యూత్ కన్వీనర్ కారుకుండి శ్రీను, మైలపల్లి రాహుల్, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## స్థానిక వ్యక్తిని వాలంటీర్‌గా నియమించాలని గ్రామస్థులు వేడుకోలు



మాట్లాడుతున్న గ్రామస్థులు

కొయ్యూరు : స్థానికంగా ఉండే మా గ్రామంలోని వ్యక్తిని మాత్రమే వాలంటీర్‌గా నియమించాలని కొయ్యూరు మండలం కొమ్మిక పంచాయతీ పరిధిలోని కొత్త తుమ్మలబంధ గ్రామస్తులు కోరుతున్నారు. మా క్లస్టర్ కాని వ్యక్తిని అంటే స్థానికంగా ఉండే వ్యక్తిని వాలంటీర్‌గా నియమించి, ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను, నిధులను మా గ్రామం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నియమిస్తే, స్థానిక వ్యక్తిని నియమించండి, లేదంటే వాలంటీర్ వ్యవస్థ మాకు వద్దని తేల్చి చెప్పారు. ఇది వరకు వాలంటీర్ ఉన్నప్పటికీ మాకు ఎటువంటి సమాచారం గానీ, ప్రభుత్వ సేవలు, పథకాలు గానీ అందడం లేదన్నారు. గతంలో రెండు నెలల కోటా బియ్యం కూడా అందలేదన్నారు. కావున స్థానికంగా ఉన్న వాలంటీర్‌నే నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు ఎలమంచిలి వరహాలబాబు పాల్గొన్నారు.

# ముస్లింలలో 6.96 శాతమే గ్రాడ్యుయేట్లు

## రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



న్యూఢిల్లీ : ముస్లింలలో గ్రాడ్యుయేషన్, ఆపై చదువులు చదువుతున్న వారి సంఖ్య 6.96 శాతం మాత్రమేనని మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి ముఖ్తార్ అబ్బాస్ నక్వీ వెల్లడించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 43 శాతం ముస్లిం జనాభాలో కేవలం 2.75 శాతం మాత్రమే గ్రాడ్యుయేట్లు ఉన్న విషయం వాస్తవమేనా అని రాజ్యసభలో వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ మంత్రి ఈ విషయం తెలిపారు. వివిధ పథకాలు, కార్యక్రమాల కింద ముస్లింలలో అక్షరాస్యత సంఖ్యను పెంచడానికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ ఇలాంటి దయనీయ స్థితికి కారణాలేమిటన్న ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ముస్లిం జనాభాలో అక్షరాస్యత 68.5 శాతం ఉన్నట్లుగా 2011 జనాభా లెక్కలు స్పష్టం చేస్తున్నాయని అన్నారు. హిందు జనాభాలో అక్షరాస్యత 73 శాతం, క్రైస్తవ జనాభాలో అక్షరాస్యత 84 శాతం, సిక్కులలో 75 శాతం, జైన్‌లలో 94 శాతం అక్షరాస్యత ఉన్నట్లు తెలిపారు. ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు, జైన్‌లు, బౌద్ధ మతస్థులు, పార్సీలు వంటి ఆరు నోటిఫైడ్ మైనార్టీ మతస్థులు ఆర్థిక, సామాజిక, విద్యా రంగాలలోల రాణించేందుకు తమ మంత్రిత్వ శాఖ అనేక పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు.

గడచిన ఏడేళ్ళ కాలంలో ఆయా మైనార్టీ వర్గాలకు చెందిన అర్హులైన విద్యార్థులకు 4.52 కోట్ల విలువ చేసే స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల ఫలితంగా మైనార్టీ విద్యార్థుల్లో ముఖ్యంగా ముస్లిం విద్యార్థినుల్లో డ్రాప్ అవుట్ రేట్ గణనీయంగా తగ్గినట్లు మంత్రి తెలిపారు. హజ్ యాత్ర సబ్సిడీ రద్దు ఎందుకంటే... విద్యాపరంగా మైనార్టీ మతస్థుల సాధికారికత కోసం వారి కోసం ప్రవేశపెట్టిన 3 స్కాలర్‌షిప్ పథకాలకు బడ్జెట్ కేటాయింపును 287 కోట్ల రూపాయలకు పెంచిన దృష్ట్యా 2018-19 నుంచి హజ్ యాత్రకు ఇచ్చే సబ్సిడీని పూర్తిగా రద్దు చేసినట్లు మంత్రి తెలిపారు. హజ్ యాత్రకు సబ్సిడీ కింద 2017-18లో పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు 210 కోట్ల రూపాయలు ఖర్చు అయినట్లు మంత్రి తెలిపారు.

### పోలవరం సవరించిన వ్యయానికి సలహా సంఘం ఆమోదం

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించి జనవరి 2011, ఫిబ్రవరి 2019లో సవరించిన అంచనా వ్యయానికి ప్రాజెక్ట్ సలహా సంఘం ఆమోదం తెలిపిందని జల శక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తెలిపారు. రాజ్యసభలో విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించి సవరించిన సవివర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) ఏదీ రాష్ట్ర ప్రభుత్వం తమ ఆమోదానికి పంపించలేదని చెప్పారు. 10,151 కోట్ల అంచనా వ్యయం (2005-06 ధరల ప్రాతిపదికపై)తో పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన డీపీఆర్‌ను ఇరిగేషన్, వరదల నియంత్రణ, బహుళార్థసాధక ప్రాజెక్ట్‌లకు సంబంధించిన సలహా సంఘం 2009 జనవరి 20న జరిగిన 95వ సమావేశంలో అమోదించిందని మంత్రి వెల్లడించారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం డీపీఆర్ సవరణ కోసం ఎలాంటి ప్రతిపాదన చేయలేదని చెప్పారు.

# విశాఖ శ్రీ శారదాపీఠంలో అడ్డై కృత్తిక వేడుకలు



రుషికేష్ : సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఆరాధిస్తూ అడ్డై కృత్తిక పర్వదినాన్ని విశాఖ శ్రీ శారదాపీఠం ఘనంగా నిర్వహించింది. చాతుర్మాస్య దీక్ష కోసం రిషికేష్ లో ఉంటున్న పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారు, శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారు సోమవారం పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి స్తోత్రాలను పఠిస్తూ పలు పూజలు నిర్వహించారు. మరోపక్క చినముసిడివాడలోని పీఠం ప్రాంగణంలోను అడ్డై కృత్తిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాలకావిడిని ఊరేగించి సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి నైవేద్యం సమర్పించారు. విశాఖ శ్రీ శారదాపీఠంలో షణ్ముఖ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శనమిస్తుంటాడు. ఆరు ముఖాలతో ద్రావిడ విమానంపై ఆసీనులై ఉంటాడు. ఇటువంటి ప్రతిమ దక్షిణ భారతదేశంలో మరెక్కడా లేదు. అడ్డై కృత్తిక పర్వదినాన్ని ప్రతి ఏటా ఆషాఢ మాసంలో కృత్తిక నక్షత్రం రోజున నిర్వహిస్తారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అత్యంత ప్రీతికరమైన రోజుగా అడ్డై కృత్తికను అభివర్ణిస్తారు. స్వామి పిండ రూపం నుంచి శరీరం పొందిన రోజుగా దీన్ని జరుపుకుంటారు. విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి నిత్య ఉపాసకులు



## వీరుమామ సమర్పణ 'విభాస్ మూవీస్ & ఎంటర్టైన్మెంట్ 'ప్రొడక్షన్ నెంబర్ 1 మోషన్ పోస్టర్ విడుదల




విశాఖ సిటీ : .ప్రముఖ యాంకర్ మరియు ఈవెంట్ డైరెక్టర్ వీరుమామ సినిమా నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టి తన మొదటి సినిమా ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ ను స్నేహితుల రోజు సందర్భంగా విడుదల చేసారు. దర్శకులు బాబీ ఈ మొదటి ప్రోజక్ట్ కు దర్శకులు గా వ్యవహరిస్తున్నారని , స్నేహం మరియు కాలేజీ లైఫ్ , కుటుంభం నేపథ్యంలో పూర్తి వినోద భరితంగా సినిమా ఉండబోతుందని మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తామని వీరుమామ తెలిపారు.

# మోడరన్ వార్డులో నిధులు గోల్ మాల్



మధురవాడ : జీవీఎంసీ నిధులు దుర్వినియోగం కు ఆరో వార్డు లో జరుగుతున్న పనులు అందుకు నిదర్శనంగా ఉన్నాయని టిడిపి ఆ వార్డు అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. పన్నుల రూపంలో సేకరించిన ప్రజాధనాన్ని ఆ ప్రజలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రైవేట్ అపార్ట్మెంట్ వాసులకు మౌలిక వసతుల కల్పన పై సోమవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.

వారం రోజుల క్రితం పీఎం పాలెం చివరి బస్టాప్ వద్ద రెండు ప్రైవేట్ అపార్ట్మెంట్లకు లబ్ధి కలిగే విధంగా డ్రైనేజీ వ్యవస్థ నిర్మించడానికి సుమారు 17 లక్షల రూపాయలను జీవీఎంసీ అధికారులు విడుదల చేశారని అలాగే ఇప్పుడు పీఎం పాలెం మొదటి బస్ స్టాప్ సమీపంలో రాత్రికి రాత్రే రైన్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం కోసం లక్షలాది రూపాయలు నిధులు వెచ్చిస్తున్నారు అని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అలాగే ఆయన కుమార్తె ఆరో వార్డు కార్పొరేటర్ ప్రియాంక తెలియకుండానే ఈ పనులు జరుగుతున్నాయా అని ఎద్దేవా చేశారు. తక్కువ ఖర్చుతో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమీపంలో ఉన్న భూగర్భ డ్రైనేజీ నీ వదిలిపెట్టి కేవలం కొంతమంది పెద్దల కోసం జీవీఎంసీ నిధులు ఖర్చు చేస్తున్నారని దీనిపై సమగ్ర విచారణ చేపట్టి బధ్యుల పై చర్యలు తీసుకోవాలని ఆయన తన ప్రకటనలో కోరారు.

### సాక్షర భారత్ కోఆర్డినేటర్లకు ఉద్యోగ ఉపాధి కల్పిస్తానని

# సీఎం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

### ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ



గొలుగొండ : సాక్షరభారత్ కోఆర్డినేటర్లుకు ఉద్యోగ ఉపాధి కల్పిస్తానని నేటి ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చినమాట కట్టుబడి ఉండాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. గొలుగొండ సాయిబాబా గుడి వద్ద సాక్షరభారత్ కోఆర్డినేటర్ల సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు పాదయాత్రలోరాష్ట్ర వ్యాప్తంగా సుమారు 21వేల సాక్షరభారత్ (వయోజన విద్య) కోఆర్డినేటర్లు ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారని, వీరందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆనాడు జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. రెండు వేల రూపాయలు గౌరవ వేతనం తీసుకుంటూ ఎనిమిది సంవత్సరాల పాటు గ్రామ కోఆర్డినేటర్లుగా పని చేస్తూ 2018లో తొలగించడం జరిగిందని, ఉపాధి కోల్పోయిన కోఆర్డినేటర్లును ఎన్నికల ముందునాడు ప్రస్తుత ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన మాట నేటికీ అయినా నెరవేరుస్తారని గ్రామ సమన్వయ కర్తలు ఆశతో ఎదురుచూస్తు న్నారన్నారు. మాట తప్పను మడమ తిప్పను అని చెప్పి రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయకపోగా నూతన పరిశ్రమలు లేక మరో పక్క నిత్యావసరాల ధరలు పెరుగుతున్నప్పటికి ఇకనైనా సాక్షరభారత్ కోఆర్డినేటర్లు ఆదుకోవాలన్నారు. లేనిపక్షంలో పాదయాత్రలో ఇచ్చిన మాట నిలబెట్టుకునే వరకు మరింత ఉద్యమాలు చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాక్షర భారత్ కోఆర్డినేటర్లు కె.అప్పారావు, బి.చంటి, జె.రమణ, ఎస్.సూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

### భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో

# మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. మహిళా మోర్చా విశాఖపట్నం జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత రాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మల కిషోర్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్ విచ్చేశారు. ఈ సందర్భంగా నిర్మల కిషోర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం అవ్వాలంటే వార్డు స్థాయిలో కమిటీల నిర్మాణం జరగాలని, మన ప్రధాని నరేంద్ర మోడీ మహిళా సాధికార దిశగా అడుగులు వేస్తూ కేంద్రంలో ఎక్కువమంది మహిళలకు అవకాశం ఇచ్చారని, ఆయన నాయకత్వంలో మనమందరం కలిసి పనిచేస్తూ మహిళా మోర్చాని ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాధవ్ మాట్లాడుతూ స్త్రీ కి సమాజంలో ఒక సముచిత స్థానం ఉందని, మహిళలు అన్ని రంగాలలో కూడా ముందుకు వచ్చి విజయం సాధిస్తున్నారని అన్నారు. మీరందరు కూడా మీ మీ బాధ్యతలలో బాగా పనిచేసి రాణించాలని అన్నారు.

# న్యాయం చేయండి మహాప్రభో ....

### బ్రాండిక్స్ నిర్వాసిత పూడిమడక మత్స్యకారులు



అచ్యుతాపురం : బ్రాండిక్స్ యాజమాన్యం పూడిమడక మత్స్యకారులతో చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేసి న్యాయం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము డిమాండ్ చేశారు . సోమవారం తహశీల్దార్ కార్యలయం వద్ద తమకు న్యాయం చేయాలని బ్రాండిక్స్ నిర్వాసిత మత్స్యకారులు ఆందోళన నిర్వహించి అనంతరం తహశీల్దార్ రాంబాయికి వినతిపత్రం అందజేశారు . ఈ ఆందోళనలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బ్రాండిక్స్ యాజమాన్యం మత్స్యకారులతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఉపాధి లేక నష్టపరిహారం అందించాలన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం అనేక సార్లు ఆర్ డిఒ, ఎం ఆర్ఒ, ప్రభుత్వ అధికారులు, బ్రాండిక్స్ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈ సమస్యను సానుకూలంగా పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు చోడిపల్లి అప్పారావు, సిఐటియు మండల కార్యదర్శి కూండ్రపు సోము నాయుడు , చెందక ముసిలినాయుడు, నిర్వాసితులు చాపల కృష్ణ, మేరుగు రవిప్రసాద్ , మేరుగు కొండమ్మ తదితరులు ఉన్నారు.

# కార్మిక నేత వీవీఆర్ కు కన్నీటి వీడ్కోలు

### రామారావు భౌతిక కాయానికి నివాళులు అర్పించిన పలువురు నేతలు





విశాఖపట్నం : ఆయన ఒక కార్మిక శక్తి... ఆయన ప్రసంగాలు వింటే ఉప్పెనలా ఎగిసి పడాల్సిందే.. యజమానుల పాలిట ఆయన సింహస్వప్నం... ఉద్యోగులకు కార్మికులకు ఆయన వెన్నుదన్ను... పారిశ్రామిక నగరం, కార్మిక వాడ, విశాఖ నగరంలో కార్మిక ఉద్యమ నిర్మాత కామ్రేడ్ వీవీ రామా రావు అస్తమయం కార్మిక వర్గానికి తీరని లోటుగా చెప్పవచ్చు. ముక్కుసూటిగా.. మొహం మీద చెప్పే నాయకుడిగా.. ఉన్నది ఉన్నట్టు గా కార్మికుల పక్షాన .. ఉద్యోగుల పక్షాన.. పేదల పక్షాన నిలబడి పోరాటమే ఆయన నైజం...

కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు, ఏఐటీయూసీ జాతీయ ఉపాధ్యక్షులు కామ్రేడ్ వీవీ రామారావు అంతిమయాత్ర కన్నీటి వీడ్కోలు మధ్య సాగింది. ఎంవిపి కాలనీ నుంచి పెదవాల్తేరు స్మశాన వాటిక వరకు అంతిమయాత్ర సాగింది. అనంతరం పెదవాల్తేరు శ్మశానవాటికలో రామారావు అంత్యక్రియలు కుటుంబ సభ్యులు నిర్వహించారు. సెవెన్ హిల్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం మరణించిన రామారావు మృతదేహాన్ని సోమవారం ఉదయం ఎంపీపీ కాలనీలో గల వారి ఫంక్షన్ హాల్ వద్ద ప్రజల సందర్శనార్థం ఉంచారు. ఈ సందర్భంగా బంధువులు మిత్రులు, శ్రేయోభిలాషులు, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, కార్మిక సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు హాజరై రామారావు పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. కామేశ్వరరావు, ఏ జే స్టాలిన్(సీపీఐ కార్పొరేటర్ ) ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, ప్రముఖ సామాజిక రాజకీయ విశ్లేషకులు, ఏఐటీయూసీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు టీ లక్ష్మీనారాయణ, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ, నాయకులు బాల సతీష్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జేవీ ప్రభాకర్, సిపిఎం నగర కార్యదర్శి , కార్పొరేటర్ బి. గంగారావు, సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు. బిఎస్ పద్మనాభ రాజు, జగ్గు నాయుడు, ఆర్ కే ఎస్ వి కుమార్, సిపిఐ నగర కార్యదర్శి ఎం పైడి రాజు, సహాయ కార్యదర్శి ఎస్ కె. రెహమాన్,

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, విశాఖపట్నం పోర్టు హార్బర్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి సి హెచ్ మసేన్, ఏఐటియుసి జిల్లా నాయకులు జి వామనమూర్తి, అల్లు బాబురావు, ఎల్ వి రమణ, కోట సత్తిబాబు, అడ్డూరి శంకర్, కే సత్యనారాయణ, ఎల్ వెంకటేష్, పడాల గోవిందు, తిరుపతి రావు, బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు. మల్లేశ్వరరావు, యుగంధర్, కోటేశ్వరరావు

విశాఖపట్నం పోర్ట్ ఏఐటీయూసీ నాయకులు పోతున్న, నరసింగరావు, కెవి రమణ, మాజీ కార్పొరేటర్లు జగ్గుపిల్లి అప్పలరాజు, ఆళ్ల శ్రీనివాస్ రావు, వైసీపీ నేత, మేయర్ భర్త గొల్ల గాని శ్రీనివాస్, వైసిపి నాయకులు దేవరకొండ మార్కండేయులు తో పాటూ భూమాత రియల్ ఎస్టేట్ సంస్థ అధినేత పూర్ణచందర్రావు, దసపల్లా హోటల్ అధినేత రాఘవేంద్ర రావు పలు రాజకీయ పార్టీల ప్రముఖులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దృష్టి పెట్టండి

## - జివిఎంసి కమిషనర్ డా. జి.సృజన



విశాఖపట్నం : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దృష్టి సారించాలని జివిఎంసి కమిషనర్ డా.జి. సృజన శానిటరీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె 3వ జోన్ 24వ వార్డు పరిధిలో తులసి పేట తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సీహనల్ వ్యాదులైన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబల కుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, కాలువలలో స్ప్రేయింగు చేయించాలని, ఎక్కడా నీటి నిల్వలు లేకుండా చూడాలని, వారంలో ప్రతి శుక్రవారం "డ్రైడే" పాటించేలా చూడాలని, డెంగ్యూ, మలేరియ కేసులు నమోదు అవకుండా చూడాల్సిన బాధ్యతా మలేరియా సిబ్బందిపై ఉందని కమిషనర్ తెలిపారు. పారిశుధ్య సిబ్బందిచే 8గంటలు పని చేయించాలని రోడ్లు, కాలువలు శుభ్రపరచాలని ప్రతీ ఇంటి నుండి తడి-పొడి మరియు ప్రమాదకరమైన చెత్తను సేకరించాలని కమర్షియల్ ఏరియాలలో కూడా చెత్త సేకరణ జరగాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. పిన్ పాయింట్ వారిగా పారిశుధ్య కార్మికులను సర్దుబాటు చేయాలని, ఎ పనికి నిర్దేశించిన పారిశుధ్య కార్మికులను ఆ పనికే ఉపయోగించాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండా చూడాలని ఆదేశించారు. వార్డులో త్రాగు నీరు, విద్యుత్ దీపాలు, పారిశుధ్య కారికుల పనితీరుపై స్థానిక ప్రజలను అడిగి తెలుసికున్నారు. ఈ పర్యటనలో 3వ జోనల్ కమిషనర్ కె.శివ ప్రసాద్, కార్యనిర్వాహక ఇంజనీర్ చిరంజీవి, శానిటరీ సూపర్వైజర్ జనార్ధన, శానిటరీ ఇన్స్పెక్టర్ సన్యాసి నాయుడు మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విశాఖ స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జి.వెంకటేశ్వరరావు (జీవీ) ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించి పూల బొకే ఇచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నా 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు, రంజిత్ ప్రాపర్టీస్ అండ్ డెవలపర్స్ అధినేత అన్నెపు రంజిత్ కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి నంబాల రాజేష్ కుమార్, జె.డి.ఆర్ గ్రూప్ అధినేత అంపోలు జగదీష్ తదితరులు.

# సియం జగన్ సారధ్యంలోనే కళింగ జాతికి గుర్తింపు

- కళింగ కులానికి సముచిత స్థానం వైకాపా తోనే సాధ్యం అయింది
- కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి ఆధ్వర్యంలో కళింగ కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్లకు ఆత్మీయ సత్కారం
- సీఎం జగన్, ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌ఛార్జి ఎంపీ విజయ సాయి రెడ్డి సారథ్యంలో పార్టీ అభివృద్ధికి కృషి
- ఏడు మంది ప్రతినిధులతో రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు




విశాఖపట్నం : ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్‌రెడ్డి సారధ్యంలోనే కళింగ జాతికి గుర్తింపు, గౌరవం లభించిందని ఏపి కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కళింగ కుల పెద్దలతో సంప్రదించి, సీఎం వైఎస్ జగన్, ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జ్ ఎంపీ విజయసాయిరెడ్డి సహాయ సహకారాలతో రాష్ట్రస్థాయి కార్యాచరణ రూపొందిస్తామని ఆంధ్ర ప్రదేశ్ కళింగ కార్పొరేషన్ చైర్మన్ పెడాడ తిలక్ పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర ఆర్థిక రాజధాని విశాఖ వేదికగా కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి ఆధ్వర్యంలో ఏపీ కళింగ కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్లకు అభినందన సభ మరియు ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేదికలో కళింగ కార్పొరేషన్ చైర్మన్ చైర్మన్ పెడాడ తిలక్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 మంది కళింగ డైరెక్టర్లకు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో చైర్మన్ పేడాడ తిలక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కళింగ కుల అభివృద్ధిక, కళింగ జాతి గుర్తింపు సీఎం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్యమైందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న కళింగ జాతి మొత్తం జీవితాంతం జగన్ వెంటే నడుస్తా మని అన్నారు. రాష్ట్ర స్థాయి కమిటీలు ఏర్పాటు చేయుటకు గ్రామా, మండల, జిల్లాల, నియోజకవర్గాల వారీగా కుల సమస్యలు స్థితిగతులపై కమిటీలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాల వారీగా కమిటీల ఏర్పాటుకు రాష్ట్ర స్థాయి కమిటీని ఈ సమావేశంలో ఎన్ను కున్నారు. ఈ కమిటీలో ఏడు గురు సభ్యులు గా 1) ప్రొఫెసర్ గుంట తులసీరావు, 2) ప్రొఫెసర్ పూజారి హరి ప్రకాష్, 3)డాక్టర్ సూర్య0,4) కోత మురళీ,5) చింతాడ రామ్మోహన్,6) డాక్టర్ శివాజీ,7) చింతాడ రవికుమార్ ఉంటారన్నారు. ఈ కమిటీ సభ్యులు జిల్లాల వారీగా పర్యటించి కళింగ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.

అనంతరం కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలోని కళింగ కులస్తుల అభివృద్ధికి, జాతి సభ్యులందరినీ ఒక్కతాటిపై నడిపించేందుకు తాను ఎప్పుడూ కమిటీ సభ్యులకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి కళింగ కార్పొరేషన్ కు అన్ని విధాలా సహాయ సహకారాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఆత్మీయ అభినందన సమావేశానికి రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల కళింగ కుల పెద్దలు విచ్చేశారు.








# గీతంలో ఘనంగా విజేతల దినోత్సవం

## ఎచీవర్స్ డే లో ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులు




సాగర్‌నగర్ : దేశంలోని ప్రముఖ డీమ్డ్ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా పేరొందిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నుంచి కోవిడ్-19 విపత్కర పరిస్థితులలోను రికార్డు స్థాయిలో 3250 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించడంతో ఎచీవర్స్ డే పేరిట సోమవారం తేది: 02-08-2021న విజేతల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దాదాపు 150 కి పైగా ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు గీతం ఇంజనీరింగ్, సైన్స్, మేనేజ్‌మెంట్, ఫార్మశీ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన ఇంటర్వూల ద్వారా విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఈ ఘనతను సాధించినట్లు విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ ప్రకటించారు. తెలుగు రాష్ట్రాలలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులను ఉద్యోగస్తులుగా ఏటా అందిస్తున్న ఘనత గీతం విశ్వవిద్యాలయందే నని పేర్కొన్నారు. గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు మాట్లాడుతూ కరోనా మహమ్మారి చుట్టుముట్టిన ప్రస్తుత తరుణంలో విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడం విశేషం అని విద్యార్థులను అభినందిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు.గీతం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతున్నామని, విద్యార్థులను దేశం గర్వించే మానవ వనరులుగా తీర్చిదిద్దటం తమ లక్ష్యమని ఆయన ప్రకటించారు. కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ మానవవనరుల విభాగం అధిపతి కె.రంగకుమార్ మాట్లాడుతూ గీతం సాధిస్తున్న విజయాలను ప్రతి ఒక్కరు గమనిస్తున్నారని, నాణ్యత ప్రమాణాలను పాటిస్తున్న ఉన్నత విద్యాలయంగా గీతం ప్రగతి స్ఫూర్తిదాయకమన్నారు. కోవిడ్-19 యువతరానికి కొత్త సవాళ్ళును విసిరిందని వాటిని అవకాశాలుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.

గీతం పూర్వ విద్యార్థి ఇన్‌వెనియో బిజినెస్ సొల్యూషన్స్ ఉపాధ్యక్షుడు రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రాంగణ నియామకాలలో ఎంపికైన విద్యార్థులు తాము ఉద్యోగ బాద్యతలు చేపట్టే కంపెనీలు గర్వించే విధంగా ప్రతిభను చాటాలని కనీసం నాలుగేళ్ళ పాటు నిలకడగా శక్తి సామర్థ్యాలను ఆయా కంపెనీల ప్రగతికి వినియోగించాలన్నారు. కార్యక్రమంలో గీతం కార్యదర్శి ఎమ్.భరద్వజ్, గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియార్, గీతం ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ ఎస్.గణపతి, ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ సి.విజయశేఖర్, మేనేజ్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ వై.గౌతమ్ రావు, సైన్స్ కోర్సుల డీన్ ప్రొఫెసర్ ఎ.సుబ్రహ్మణ్యం, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ అసిస్టెంట్ డీన్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్, డైరక్టర్ శ్రీరామ్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

కోవిడ్-19 నిబంధనలను పాటిస్తూ పరిమితి సంఖ్యలో విద్యార్థులను, తల్లితండ్రుల సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ పిల్లల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దినందుకు పలువురు తల్లితండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం



కోవిడ్ సమయంలో ఇంటి వద్ద ఉన్నప్పటికి గీతం ఆన్‌లైన్ బోధన విధానం, ప్రాంగణ నియామకాలకు ఇచ్చిన శిక్షణ ఎంతో ఉపయోగపడింది. డ్రీమ్ కంపెనీ ఎమేజాన్‌లో ఏడాదికి 19 లక్షల రూపాయల వేతనంతో ఉద్యోగం లభించింది. ఇక్కడ కోర్సులతో పాటు కంప్యూటర్ లేబ్‌లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడం, నూతన టెక్నాలజీపై అవగాహన కల్గించడం వంటివి ఉపయోగపడ్డాయి.

**ఎ.జాహ్నవి, సి.ఎస్.ఇ**



గీతంలో బిఎస్‌సి ఆఖరి సంవత్సరం చదువుతున్న నాకు డెల్లాయిట్ 4 లక్షల రూపాయల వార్షిక వేతనంతో ఉద్యోగం లభించడంతో ఆనందంగా ఉంది. ఇంజనీరింగ్ విద్యార్థులతో సమానంగా ప్యాకేజీ లభించడం వెనక మా అధ్యాపకుల శిక్షణతో పాటు కోవిడ్ సమయంలో ఆన్‌లైన్ కోర్సు ఎంతో ఉపయోగపడ్డాయి.

**ఎమ్.డి.అల్‌తఫ్ హుస్సేన్ : బిఎస్సీ**



గీతంలో చేరాలన్నది నా చిన్ననాటి కల. అలాంటిది గీతంలో చేరి పి.డబ్ల్యు.సి సంస్థ ఉద్యోగంతో నాకల ను నిజం చేసుకు న్నాను.రూ.6 లక్షల వార్శిక వేతనంతో పలు దశలలో ఇంటర్వూలను ఎదుర్కొని ఈ విజయం సాధించాను. ఇంటి వద్ద నుంచి ఆన్‌లైన్ ఇంటర్వ్యూకు హజరు కావడానికి గీతం కెరీర్ గైడెన్స్ వభాగం మార్గదర్శకం చేసింది.

**శుప్రియ - కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్**



ఎక్సెంచ్యూర్ సంస్థ నిర్వహించిన ఆన్ లైన్ ఇంటర్వ్యూలో రూ. 6.5 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం సాధించటం గర్వంగా ఉంది. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా స్థిరపడాలనుకుంటున్నాను. గీతంలో ప్లేస్ మెంట్ శిక్షణ నావిజయానికి కారణం.

**హర్షిల్ పటేల్ సి.ఎస్.ఇ**



ప్రఖ్యాత ఫెడరల్ బ్యాంక్‌లో ఉద్యోగం సాధించటం ఎంతో ఆత్మ విశ్వాసాన్ని పెంచింది.

వార్షిక వేతనం రూ.12 లక్షలు. గీతంలో ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ విభాగం ఇస్తున్న శిక్షణ, నూతన అంశాలపై జరిగే వర్క్‌షాప్‌లు ఎంతో ఉపయోగపడ్డాయి.

**విష్ణు ప్రియ : ఎంబిఎ**

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com